FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :118 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ గురువారం- 18 -డిసెంబర్ - 2025

# టీటీడీకి భారీగా బ్లేడ్ల విరాళం



**హైదరాబాద్‌కు చెందిన వర్టిస్ సంస్థ ఉదారత**

**టీటీడీకి ఏడాదికి గాను రూ.1.16 కోట్ల ఖర్చు ఆదా**

**దాతలకు అభినందనలు తెలిపిన టీటీడీ చైర్మన్**

తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రముఖ సంస్థ భారీ విరాళం అందజేసింది. శ్రీవారి భక్తులు తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలో వినియోగించే బ్లేడ్లను ఏడాదికి సరిపడా ఉచితంగా అందించింది. ఈ విరాళం విలువ సుమారు రూ.1.20 కోట్లు కాగా, దీనివల్ల టీటీడీకి ఏటా బ్లేడ్ల కొనుగోలుపై అయ్యే మిగతా..2లో

# 16 మంది మావోల అరెస్ట్... మావోయిస్టు పార్టీ కీలక లేఖ



**ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్‌లో 16 మంది అరెస్ట్**

**అరెస్టులకు ఖండించిన మావోయిస్టు పార్టీ**

**అధికార ప్రతినిధి జగన్ పేరుతో మావోయిస్టుల లేఖ**

హైదరాబాద్: ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో 16 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడంపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ అరెస్టులను ఖండిస్తూ కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. కకర్ బుడ్డి, బాబ్జీ పేట్ గ్రామాల సమీపంలో నిరాయుధంగా ఉన్న తమ వారిని అరెస్ట్ చేశారని లేఖలో ఆరోపించింది. ఈ చర్య తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వాతావరణానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది. మిగతా..2లో

# పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందన



హైదరాబాద్: : పంచాయతీ ఎన్నికలు2025 మూడో విడత ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగిందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హర్షం చేశారు. పల్లెలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాయని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. మూడో విడత సర్పంచ్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే ఘన విజయం సాధించడం గ్రామీణ ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వ్యక్తం చేసిన విశ్వాసానికి స్పష్టమైన ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల మూడో విడత ఫలితాలు ప్రతిపక్షాలకు చెంపపెట్టులా మారాయని, తెలంగాణ గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పుకు ఇవి సంకేతమని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, మిగతా..2లో

### బీజేపీ కుట్రలకు నిరసనగా

# లక్ష మందితో సభ

- ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కేంద్రంపై జగ్గారెడ్డి ఆగ్రహం
- గాంధీ, నెహ్రూల పేర్లు లేకుండా బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపణ
- రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా
- అప్పుడు బీజేపీ నేతల పరిస్థితి ఏంటని ప్రశ్న



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని చూస్తోందంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా కేవలం గాంధీ, నెహ్రూలను లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, వారి పేర్లను చరిత్ర నుంచి చెరిపేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈరోజు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీజేపీ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీ, అమిత్ షాలు పుట్టకముందే, 1930లోనే మిగతా..2లో

# సీఎం రేవంత్ మామకు వైద్య బీమా నిరాకరణ


- నివా బూపా ఇన్సూరెన్స్ కంపెనీపై వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు
- గతంలోనూ ఉన్నతాధికారులు కమిషన్‌లను ఆశ్రయించిన వైనం



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మామగారికే ఓ ప్రముఖ బీమా సంస్థ షాకిచ్చింది. ఆయన చేసుకున్న వైద్య బీమా క్లెయిమ్‌ను తిరస్కరించడంతో, ఆయన న్యాయపోరాటానికి దిగారు. సీఎం మామ సూదిని పద్మారెడ్డి, నివా బూపా ఇన్సూరెన్స్ కంపెనీపై హైదరాబాద్‌లోని రెండో వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలు చేశారు. వివరాల్లోకి వెళితే, బంజారాహిల్స్ ఎమ్మెల్యే, ఎంపీ కాలనీలో నివసించే పద్మారెడ్డి గత ఐదేళ్లుగా నివా బూపా నుంచి రూ.20 లక్షల పాలసీని తీసుకుని క్రమం తప్పకుండా రెన్యూవల్ చేయించుకుంటున్నారు. ఈ ఏడాది మే 13న గుండెనొప్పితో ఆయన మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. మిగతా..2లో

### శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు

# విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది




- ప్రతి ఏడాది రాష్ట్రపతి హోదాలో ఉన్నవారు శీతాకాల విడిది కోసం హైదరాబాద్ రావడం తెలిసిందే.
- ఈ క్రమంలోనే బుధవారం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది కోసం హైదరాబాద్‌కు విచ్చేశారు.
- సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు.

### బీజింగ్‌లో కాలుష్యం కట్టడికి

# మేం ఇలా చేశాం

- దిల్లీ పొల్యూషన్‌పై భారత్‌కు చైనా కీలక సూచనలు
- కాలుష్యం వెతలు భారత్, చైనాలకు బాగా తెలుసు
- 3వేలకుపైగా భారీ పరిశ్రమలను నగరం బయటికి పంపాం
- మెట్రో రైల్, బస్ నెట్‌వర్క్‌లను బలోపేతం చేశాం
- భారత్‌కు కీలక సూచనలిస్తూ చైనా ఎంబసీ ట్వీట్



ఢిల్లి : ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా చలికాలం వేళ దేశ రాజధాని దిల్లీలో వాయుకాలుష్యం తీవ్రరూపం దాల్చింది. ఈ తరుణంలో కాలుష్య భూతం కట్టడికి చైనా రాయబార కార్యాలయం కీలక సూచనలు చేసింది. వేగవంతమైన నగరీకరణ జరిగే క్రమంలో వాయు కాలుష్యం వల్ల కలిగే ఇబ్బందుల గురించి భారత్, చైనాలకు బాగా తెలుసని చైనా రాయబార కార్యాలయం అధికార ప్రతినిధి యూ జింగ్ పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రపంచ పొగమంచు రాజధానిగా పిలిచిన చైనా రాజధాని బీజింగ్‌లో గత పదేళ్ల వ్యవధిలోనే గాలి నాణ్యతను గణనీయంగా పెంచగలిగామని ఆమె తెలిపారు. కాలుష్యాన్ని బీజింగ్ నగరం ఎలా ఎదుర్కొందనే సంపూర్ణ సమాచారంతో స్టెప్ బై స్టెప్ సూచనలను మిగతా..2లో

### ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను

# కొట్టివేసిన స్పీకర్




- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ తీర్పు
- ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన గడ్డం ప్రసాద్ కుమార్
- ఎమ్మెల్యేలు సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పష్టీకరణ

ఢల్లి : ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక తీర్పు వెలువరించారు.

### హోంమంత్రి అనితకు కృతజ్ఞతలు

# తెలిపిన మంత్రి నారా లోకేశ్



- యువగళం పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నామన్న లోకేశ్
- కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను యజ్ఞంలా పూర్తి చేశారని అనితకు ప్రశంస
- పోస్టుల భర్తీని అడ్డుకునే కుట్రలను అనిత సమర్థంగా ఎదుర్కొన్నారని కితాబు
- హోంమంత్రితో పాటు అధికార యంత్రాంగానికి లోకేశ్ ధన్యవాదాలు

### స్వచ్ఛ రథం

# సత్ఫలితాలనిస్తోంది

**కూటమి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్**

**గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే 'అడవి తల్లి బాట'కు అధిక ప్రాధాన్యం**

**'పల్లె పండుగ 1.0' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం**

**పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం**

**ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత**



### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు...

# స్పీకర్ తీర్పుపై కేటీఆర్ ఫైర్

**ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ల కొట్టివేత**

**అసెంబ్లీలో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ఖూనీ చేసిందన్న కేటీఆర్**

**ఉప ఎన్నికలకు భయపడే కాంగ్రెస్ అనైతిక చర్యలకు పాల్పడుతోందని విమర్శ**

**కాంగ్రెస్ ఒత్తిడితోనే స్పీకర్ అప్రజాస్వామిక నిర?యం తీసుకున్నారని ఆరోపణ**

**స్పీకర్ నిర?యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న బీఆర్ఎస్**



హైదరాబాద్: ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను స్పీకర్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగంపైన, దేశ అత్యున్నత న్యాయస్థానాలపైన ఏమాత్రం గౌరవం లేదని ఈ ఘటనతో మరోసారి రుజువైందని కేటీఆర్ అన్నారు. కేవలం రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఫొటోలకు ఫోజులిస్తే సరిపోదని ఎద్దేవా చేశారు. తన తండ్రి రాజీవ్ గాంధీ తెచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని గౌరవించడంలో విఫలమైన అసమర్థ నేతగా రాహుల్ గాంధీ చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. అభివ ృద్ధి కోసమే పార్టీ మారామని చెబుతున్న ఎమ్మెల్యేలను కాపాడటం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. కేవలం ఉప ఎన్నికలకు భయపడే కాంగ్రెస్ పార్టీ, ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకోవడానికి వెనకాడుతోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, త్వరలో పంచాయతీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ భయపడుతోందని తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ జాప్యం వెనుక ఉన్న భయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే స్పీకర్ ఫిరాయింపుల పిటిషన్లకు వ్యతిరేకంగా నిర?యం తీసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పుల స్ఫూర్తిని విస్మరించి, స్థానిక కాంగ్రెస్ నాయకత్వం ఒత్తిడికి స్పీకర్ తలొగ్గడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర?యాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సాంకేతిక కారణాలతో ఎమ్మెల్యేలను తాత్కాలికంగా కాపాడుకోవచ్చుని, కానీ వారి నియోజకవర్గాల్లోని ప్రజలు ఇప్పటికే ప్రజాక్షేత్రంలో వారిపై అనర్హత వేటు వేశారని కేటీఆర్ పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## వచ్చే జనవరి నుంచి జిల్లాల్లో సీఎం చంద్రబాబు ఆకస్మిక తనిఖీలు

చేందుకు జనవరి నుంచి జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడతానని ఆయన హెచ్చరించారు. కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆర్థిక, ఆర్థికేతర అంశాలుగా విభజించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ శాఖలో ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయో విశ్లేషణ చేసి, పాలనను మెరుగుపరచాలన్నారు. గ్రీవెన్సులు తక్కువగా వస్తేనే పాలన బాగున్నట్లు లెక్క అని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే త్రైమాసికానికి 'జీరో గ్రీవెన్సుల'ను లక్ష్యంగా నిర్దేశించారు. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మురుగు కాలువలను రాబోయే మూడు నెలల్లోగా పూర్తిగా శుభ్రపరిచేందుకు కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే జలవనరుల శాఖ వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. నీటి భద్రత గురించి మాట్లాడుతున్న తరుణంలో ప్రజలకు తాగునీటి కష్టాలు ఉండకూడదని చంద్రబాబు తేల్చిచెప్పారు.

## హోంమంత్రి అనితకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేశ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనితపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. తాను యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను హోంమంత్రి ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను ఒక యజ్ఞంలా పూర్తి చేశారంటూ మంత్రి అనితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "యువగళం పాదయాత్రలో కానిస్టేబుళ్ల పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చాను. కానిస్టేబుల్ పోస్టుల భర్తీని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. నా హామీని నెరవేర్చేందుకు కానిస్టేబుళ్ల ఎంపిక ప్రక్రియను ఒక యజ్ఞంలా చేపట్టి పూర్తి చేసిన గౌరవ హోం మంత్రి వంగలపూడి అనిత గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ పోస్టుల భర్తీని అడ్డుకునేందుకు వేసిన కుట్రపూరిత కేసులను అత్యంత చాకచక్యంగా పరిష్కరించడం వెనుక అధికార యంత్రాంగానికి హోంమంత్రి గారు పూర్తి సహాయ, సహకారాలు అందించారు. సీఎం గారు, డిప్యూటీ సీఎం గారి చేతుల మీదుగా కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హోం మంత్రి గారికి, అధికార, పోలీసు యంత్రాంగానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అంటూ లోకేశ్ ట్వీట్ చేశారు.

## బీజేపీ కుట్రలకు నిరసనగా లక్ష మందితో సభ

గాంధీజీ 'రఘుపతి రాఘవ రాజారాం' అంటూ సత్యాగ్రహం చేశారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. ప్రజలను ఏకం చేయడానికి గాంధీ రాముడి పేరు వాడితే, బీజేపీ మాత్రం అదే పేరుతో ప్రజలను విభజిస్తోందని విమర్శించారు. "గాంధీ, నెహ్రూ మీలా క్రిమినల్స్ కాదు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ 12 ఏళ్లు జైలు జీవితం గడిపారు. అలాంటి వారిపై ఇప్పుడు బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలకు నిరసనగా త్వరలో సంగారెడ్డిలో లక్ష మందితో భారీ నిరసన సభ నిర్వహిస్తామని జగ్గారెడ్డి ప్రకటించారు. మోదీ పాలనలో పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదని, రైతులు, యువతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రజలు ఏదో ఒకరోజు రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తారని, అప్పుడు బీజేపీ నేతల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాహుల్ ప్రధాని అయ్యాక ఈడీ, సీబీఐ వంటి సంస్థలు మీ మాట వింటాయా? అని నిలదీశారు. అధికారం శాశ్వతం కాదని, బీజేపీ నేతలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

## 16 మంది మావోల అరెస్ట్... మావోయిస్టు పార్టీ కీలక లేఖ

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన 'కగార్' యుద్ధానికి మద్దతు ఇవ్వొద్దని ఈ లేఖ ద్వారా మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'మావోయిస్టు ముక్త్', 'ప్రతిపక్ష ముక్త్' లక్ష్యాలతో ఈ యుద్ధాన్ని అమలు చేస్తోందని విమర్శించింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ' వంటి నినాదాలతో దేశంలోని ఇతర పార్టీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించింది. ఎన్నికల కమిషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ సంస్థలను కేంద్రం తన ఆధీనంలో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ అని లేఖలో పేర్కొంది. బీజేపీ విధానాలు కేవలం కార్పొరేట్లకు మాత్రమే మేలు చేస్తున్నాయని విమర్శించింది. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేలా చూసేందుకు ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

## టీటీడీకి భారీగా బ్లేడ్ల విరాళం

రూ.1.16 కోట్ల వ్యయం ఆదా కానుంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ బ్లేడ్ల తయారీ సంస్థ 'వర్టిస్' ఈ విరాళాన్ని అందించింది. సంస్థ డైరెక్టర్ బొడ్డుపల్లి శ్రీధర్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి విరాళాన్ని అధికారికంగా అందజేశారు. భక్తుల కోసం ఉపయోగించే 'సిల్వర్ మ్యాక్స్ హాఫ్ బ్లేడ్లను' వారు విరాళంగా ఇచ్చారు. తిరుమల కల్యాణకట్టలో రోజుకు సగటున 40 వేల బ్లేడ్లను వినియోగిస్తుంటారు. ఈ నేపథ్యంలో వర్టిస్ సంస్థ అందించిన విరాళం టీటీడీకి ఆర్థికంగా ఎంతో ఊరటనివ్వనుంది. ఈ సందర్భంగా చైర్మన్ బీఆర్ నాయుడు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. "శ్రీవారి భక్తులకు సేవలో భాగస్వాములైన దాతలకు హృదయపూర్వక అభినందనలు" అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

## శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది

శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌కు హైదరాబాద్ కు చేరుకున్నారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. హకీంపేట ఎయిర్‌పోర్టులో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. హకీంపేట, అల్వాల్, బొలారం, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ కొనసాగుతుంది. రాష్ట్రపతి పర్యటన ముగిసే వరకు డ్రోన్లు, పారా గ్లైడర్స్, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్టు ఎగురవేతపై నిషేధం. 18న సికింద్రాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిలిమ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. పలు అభివృద్ధి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో ప్రముఖుల కోసం 'ఎట్ హోమ్', పౌరుల భేటీ లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

## సీఎం రేవంత్ మామకు వైద్య బీమా నిరాకరణ

చికిత్సకు అయిన రూ.23.50 లక్షల బిల్లును చెల్లించి, అనంతరం బీమా కోసం క్లెయిమ్ చేశారు. అయితే, పద్మారెడ్డికి మూడేళ్ల వయసు నుంచే పోస్ట్ పోలియో పెరాలసిస్ ఉందని, ఆ కారణంతో క్లెయిమ్‌ను తిరస్కరిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది. పాలసీ జారీ చేసేటప్పుడు లేవనెత్తని అభ్యంతరాన్ని, ఇప్పుడు క్లెయిమ్ సమయంలో ప్రస్తావించడాన్ని పద్మారెడ్డి తన ఫిర్యాదులో తప్పుబట్టారు. గతంలో తెలంగాణ మాజీ సీఎస్ శాంతి కుమారి, మాజీ ఐపీఎస్ అధికారి డీఎస్ చౌహాన్ వంటి ఉన్నతాధికారులు కూడా వివిధ అంశాలపై వినియోగదారుల కమిషన్లను ఆశ్రయించారు. బీమా కంపెనీలు చిన్నచిన్న కారణాలతో క్లెయిమ్‌లను తిరస్కరించడం, తీర్పులు వచ్చినా అప్పీళ్లతో కాలయాపన చేయడం సర్వసాధారణంగా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఖాళీ పడవ

సమయానికి చేరుకోవాలని కాస్త ముందే బయలుదేరిందామె. కానీ రోడ్డుపై ఎప్పుడూలేనంత వాహనాల రద్దీ. ఆమెలో కోపం, అసహనం, ఆందోళన. చివరికెలాగో ఆ ట్రాఫిక్ చిక్కుముడులను దాటుకుని విమానాశ్రయం చేరుకుంది. కానీ అప్పటికే బోర్డింగ్ ప్రాసెస్ ముగిసింది. ఆమెలో చెప్పలేనంత నిరాశ. చేసేదిలేక విమానాశ్రయం నుంచి బయటికి వచ్చిందో లేదో, తను ఎక్కలేకపోయిన విమానం కుప్పకూలిపోయిందన్న వార్త. పది నిమిషాల ఆలస్యానికి కారణమైన ట్రాఫిక్ పైనా, బోర్డింగ్ అనుమతించని సిబ్బంది పైనా అప్పటివరకూ ఉన్న కోపం ఒక్కసారిగా ఎగిరిపోయింది! పైగా వాళ్ల కారణంగానే తాను ప్రాణాలతో ఉన్నానన్న కృతజ్ఞతాభావంతో మనసు నిండిపోయింది. ఇది ఆ మధ్య జరిగిన వాస్తవ ఘటన. మన చుట్టూ ఉన్న పరిస్థితులకీ, జరిగే పరిణామాలకీ ఎవరినో బాధ్యులుగా భావిస్తే వారిమీద కోపం, అసహనం కలుగుతాయి. ఆ కోపాన్ని జయించే మార్గం 'ఖాళీ పడవ- మనస్తత్వం'. ఓ వ్యక్తి నది దాటుతుండగా మరొక పడవ వచ్చి అతడి పడవని ఢీకొట్టింది. దాంతో ఆ వ్యక్తి కోపంతో ఊగిపోయాడు. తీరా చూస్తే తనను ఢీకొట్టిన పడవలో ఎవరూ లేరు. లంగరు నుంచి విడిపోయి ప్రవాహంలో కొట్టుకుపోతూ వచ్చి అది తన పడవను ఢీకొట్టిందని గ్రహించాడు. అతని కోపం తక్షణమే మటుమాయమైపోయింది. తావోయిస్ట్ తత్వశాస్త్రంలో దీన్నే 'ఖాళీ పడవ ప్రభావం' అంటారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులను 'ఖాళీ పడవలు'గా చూడగలిగితే కోపం, ఆందోళన బదులుగా అంతర్గత ప్రశాంతత కలుగుతుందన్నది ఈ తాత్విక భావనకు అర్థం. సామాజిక మాధ్యమాల్లో కనిపించే మరో కథనం కూడా ఇలాంటి భావననే తెలియజేస్తుంది. ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన వ్యక్తి ఒకరు సభామందిరంలోకి ప్రవేశించాడు. అతిథుల్లో కొందరు ఆయనకు పూర్వపరిచయం ఉన్నవారే. వారి దగ్గరికి వెళ్లి పలకరించాడు. వారి పక్కన ఉన్న అపరిచితులను కూడా మర్యాదగా పలకరించి కరచాలనం చేశాడు. ఒక్కరు మాత్రం, కరచాలనం కోసం ఆయన చాచిన చేతిని అందుకోలేదు.

# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

మొదటి పేజీ తరువాయి



అమరావతి : కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు. ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

# బీజింగ్‌లో కాలుష్యం కట్టడికి మేం ఇలా చేశాం

మొదటి పేజీ తరువాయి

'ఎక్స్' వేదికగా యూ జింగ్ ట్వీట్ చేశారు. వాయు కాలుష్యం తగ్గకముందు, తగ్గిన తర్వాత బీజింగ్ నగరం ఎలా ఉందనేది సూచించే ఫొటోలను ఈ ట్వీట్‌లో జతపరిచారు. ఈ నెల(డిసెంబరు) 15వ తేదీ నాటి బీజింగ్, దిల్లీ నగరాల గాలి నాణ్యతా సూచికల స్క్రీన్ షాట్‌లను కూడా ఆమె జోడించారు. వీటి ప్రకారం దిల్లీలో గాలి నాణ్యతా సూచీ 447 పాయింట్లు, బీజింగ్‌లో గాలి నాణ్యతా సూచీ 67 పాయింట్లు ఉంది.

కాలుష్య ఉద్గారాల నియంత్రణ కీలకం

"స్వచ్ఛమైన గాలిని సాధించడం అనేది రాత్రికి రాత్రి జరిగే పనికాదు. అయితే నిర్దిష్ట దీర్ఘకాలిక చర్యల ద్వారా దాన్ని సాధించొచ్చు. ఈ క్రమంలో వాహన ఉద్గారాలను నియంత్రించాల్సి ఉంటుంది. పారిశ్రామిక పునర్ వ్యవస్థీకరణ చేసే దిశగా అడుగులు వేయాలి. చైనా ఇలాంటి కఠిన చర్యలనే బీజింగ్ నగరంలోనూ అమలు చేసింది. యూరో-6 ప్రమాణాలకు సరిసమానమైన కాలుష్య ఉద్గార నియంత్రణ ప్రమాణాలను తు.చ తప్పకుండా బీజింగ్‌లో అమలు చేశాం. పాత వాహనాలను, బాగా పొగను వదిలే వాహనాలను వినియోగించకుండా ఆపాం" అని చైనా రాయబార కార్యాలయం అధికార ప్రతినిధి యూ జింగ్ తెలిపారు.

### వాహనాల రద్దీ తగ్గింపునకు చర్యలు

"దిల్లీలో వాయు కాలుష్యాన్ని తగ్గించాలంటే మెట్రో రైల్వే నెట్‌వర్క్‌లు, లోకల్ బస్ నెట్‌వర్క్‌లను విస్తరించడంపై భారీ పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. దిల్లీ రోడ్లపై వాహనాల రద్దీని తగ్గించేందుకు వాహనదారులకు నిర్దిష్ట కాలపరిమితి కోసం తాత్కాలిక లైసెన్స్ ప్లేట్ లాటరీలను జారీచేసే పద్ధతిని పరిశీలించొచ్చు. సరి, బేసి రిజిస్ట్రేషన్ నంబర్లు కలిగిన వాహనాలకు డ్రైవింగ్ కోసం వారంలో నిర్దిష్ట దినాలను కేటాయించొచ్చు. వారంలో ఏదో ఒకరోజున (ఆదివారం మినహా) నగరంలోని నిర్దిష్ట ప్రదేశాల మీదుగా వాహనాల రాకపోకలను తగ్గించొచ్చు లేదా పూర్తిగా ఆపొచ్చు. వాహనాల ట్రాఫిక్ ఎక్కువగా ఉండే వేళల్లో నిర్దిష్ట మార్గాల మీదుగా రాకపోకలు సాగించే వాహనదారుల నుంచి ఛార్జీలను వసూలు చేయొచ్చు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. చైనా రాజధాని నగరం బీజింగ్, దాని పొరుగునే ఉన్న టియాన్‌జిన్ నగరం, హెబీ ప్రావిన్స్‌లలోనూ కాలుష్య నియంత్రణ చర్యలను పక్కాగా అమలు చేయించాం. ఇందుకోసం పకడ్బందీ సమన్వయంతో పనిచేశాం. అందువల్లే బీజింగ్‌లో గాలి నాణ్యత పెరిగింది" అని యూ జింగ్ పేర్కొన్నారు.

బీజింగ్‌లోని 3వేలకుపైగా భారీ పరిశ్రమలు ఔట్

"బీజింగ్‌లోని అతిపెద్ద స్టీల్ కంపెనీ షౌగాంగ్‌ను నగరానికి దూరంగా మరో చోటుకు తరలించాం. దీంతో చైనా రాజధాని వాతావరణంలోకి నిత్యం విడుదలయ్యే కాలుష్య కారకాలు 20 శాతం మేర తగ్గిపోయాయి. గతంలో షౌగాంగ్ స్టీల్ కంపెనీ ఉన్న ప్రదేశాన్ని 2022 వింటర్ ఒలింపిక్స్‌లో ప్రధాన వేదికగా వినియోగించాం. వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు బీజింగ్‌లోని 3వేలకుపైగా భారీ పరిశ్రమలను నగరం అవతలికి తరలించాం. ఈ విధంగా ఖాళీ అయ్యే స్థలాల్లో పార్కులు, కమర్షియల్ జోన్లు, కల్చరల్ హబ్‌లు, టెక్ హబ్‌లు నిర్మించుకోవాలి. బీజింగ్‌లోని హోల్‌సేల్ మార్కెట్లు, రవాణా హబ్‌లు, విద్యా సంస్థలు, వైద్య సంస్థలను సమీపంలోని నగరాలకు తరలించాం. దీనివల్ల మా రాజధాని నగరంలో వాహన ట్రాఫిక్ తగ్గింది. బీజింగ్‌లోని తయారీ రంగాన్ని సమీపంలోని హెబీ ప్రావిన్స్‌కు తరలించాం. పరిశోధనలు, సేవారంగాలకు నెలవుగా దేశ రాజధానిని మార్చుకున్నాం" అని యూ జింగ్ వివరించారు.

2013లోనే కార్యాచరణ ప్రణాళిక అమల్లోకి

"బీజింగ్‌లో కాలుష్యాన్ని తగ్గించేందుకు 2013 సంవత్సరంలోనే చైనా ప్రభుత్వం ఐదేళ్ల జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. దాని అమలులో భాగంగా రాజధాని నగరంలో బొగ్గుతో నడిచే బాయిలర్లను మూసివేయించాం. ప్రజారవాణాను ప్రోత్సహించాం. ఎలక్ట్రిక్, గ్రీన్ ఎనర్జీ వాహనాల వినియోగాన్ని పెంచాం" అని యూ జింగ్ పేర్కొన్నారు.

### సంయుక్త వ్యూహం అవసరం

దిల్లీ పొరుగునే ఉన్న పంజాబ్, హరియాణా, ఉత్తర్?ప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో రైతులు పంట వ్యర్థాలను దహనం చేస్తుంటారు. ఈ విధమైన చర్య వల్ల దిల్లీ నగరంలో వాయు కాలుష్యం పెరిగిపోతోంది. గాలి నాణ్యత తగ్గిపోతోంది. ఒకవేళ వాయు కాలుష్య నియంత్రణ కోసం దిల్లీ, పంజాబ్, హరియాణా, ఉత్తర్?ప్రదేశ్ సంయుక్త వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటే ఈ పరిస్థితి మారే అవకాశాలు



ఉంటాయి. ప్రస్తుతానికి దిల్లీ, పంజాబ్, హరియాణా, ఉత్తర్?ప్రదేశ్ పరస్పర నిందలతో కాలాన్ని వెళ్లదీస్తున్నాయి.

అలాంటి వాహనాలతో డేంజర్ బెల్స్

2020 ఏప్రిల్ 1 తర్వాత భారత్‌లో ఉత్పత్తి అయ్యే అన్ని వాహనాలు బీఎస్-6 ఉద్గార ప్రమాణాలను కలిగి ఉండాలని ఇప్పటికే భారత సర్కారు నిర్దేశించింది. దీని అమలుపై ప్రత్యేక ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉంది. గత వారమే ఈ దిశగా దిల్లీ సర్కారు కీలక ప్రకటన చేసింది. బీఎస్-6 ఉద్గార ప్రమాణాలు లేని వాహనాలకు నగరంలోకి ఎంట్రీ ఇచ్చేది లేదని తేల్చి చెప్పింది. ఈ ఏడాది దీపావళి పండుగ జరిగినప్పటి నుంచి దిల్లీలో వాయు కాలుష్యం బాగా పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని తీసుకుంది. అయితే దిల్లీలో ప్రజారవాణా వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉంది. ఈ పరిస్థితుల్లో అక్కడ దీర్ఘకాలం పాటు వాహనాల రాకపోకలపై ఆంక్షలను అమలు చేయడం కష్టతరం అవుతుంది. 2023లో వెలువడిన కాగ్ నివేదిక ప్రకారం, నిర్దిష్ట ఉద్గార ప్రమాణాలు లేని దాదాపు లక్షకుపైగా వాహనాలకు కూడా దిల్లీలో పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్లు మంజూరయ్యాయి. ఈ అంశాలపై దిల్లీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. దిల్లీలో కాలుష్య కట్టడి కోసం చైనా చేసిన సూచనలు కాగితంపై బాగానే కనిపిస్తున్నాయి. కానీ వాటిని అమలు చేయడం అంత ఆషామాషీ విషయం కాదు. ఈ క్రమంలో చాలా సవాళ్లకు పరిష్కారాలను కనుగొనాల్సి ఉంటుంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా, కనీసం వచ్చే పదేళ్లలో దిల్లీలో గాలి నాణ్యతను పెంచే ప్రణాళికను భారత సర్కారు సిద్ధం చేసుకుంటే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్

మొదటి పేజీ తరువాయి

ఆయన ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టేశారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ తెలిపారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పష్టం : ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు చూపలేకపోయారని స్పీకర్? ప్రసాద్ కుమార్ అన్నారు. వారంతా సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పష్టం చేస్తూ అరికెపూడి గాంధీ, మహిపాల్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్‌గౌడ్ అనర్హత పిటిషన్లను కొట్టేశారు. ముగ్గురి ఎమ్మెల్యేలకు సంబంధించి గురువారం తీర్పు : మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేశారు. ఇందులో ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్?పై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్?ఎస్? సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈ నెల 19న మరోమారు విచారణ జరగనుంది. 8 మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన గడ్డం ప్రసాద్ కుమార్ ఇవాళ ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. కాలే యాదయ్య, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు ఇవ్వనున్నారు. అసలేం జరిగింది? : పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం




వెంకట్రావు, రాజేంద్రనగర్ నుంచి టి.ప్రకాష్ గౌడ్, బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల నుంచి కాలే యాదయ్య, జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ కుమార్, గద్వాల నుంచి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, శేరిలింగంపల్లి నుంచి ఆరెకపూడి గాంధీ, పటాన్ చెరు నుంచి జి.మహిపాల్ రెడ్డి ఉన్నారు. ఈ పది మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పీకర్ సకాలంలో స్పందించి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలని హైకోర్టు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించింది. ఈ ఉత్తర్వులతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రెండు నెలల సమయం కావాలన్న స్పీకర్ కార్యాలయం : విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ ఏడాది జులై 31వ తదీన ఆ పది మంది ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదులను మూడు నెలల్లో తేల్చాలని స్పీకర్‌ను ఆదేశించింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ వేగవంతం చేశారు. నిర్దేశించిన మూడు నెలల గడువులోపు విచారణ పూర్తి చేయకపోవడంపై నవంబర్‌లో సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కారంగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్న సుప్రీంకోర్టు, త్వరగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. లేదంటే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా స్పీకర్‌ను హెచ్చరించింది. నోటీసులు అందుకుని స్పందించిన 8 మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసేందుకు మరో రెండు నెలలు సమయం కావాలని స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంలోనే సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అభివృద్ధి పనుల కోసమే సమావేశం : ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు చెంది ఇప్పటికే క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తయింది. ఆ ఎమ్మెల్యేలపై నిర్ణయం రిజర్వ్ చేసిన స్పీకర్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల విషయంలో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా వివరణ ఇవ్వకుండా మరింత సమయం కావాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని తమ వాదనల్లో స్పష్టం చేశారు. ఇప్పటికీ తాము సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని వెల్లడించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో అధికారికంగా చేరలేదని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రితో సమావేశమైనట్లు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందన

మొదటి పేజీ తరువాయి

ఈ విజయం వెనుక సమన్వయంతో కూడిన బలమైన ప్రచార వ్యూహాలే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు విస్తరించిన ప్రచారం పార్టీకి అనుకూలంగా మారిందని తెలిపారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే విధంగా వచ్చిన ఈ తీర్పు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల గ్రామీణ ప్రజల్లో ఏర్పడిన సంతృప్తిని మరోసారి రుజువు చేసిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న ప్రజాపాలన, సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్న తీరు ఈ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయపరిచిన ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల్లో బలమైన నమ్మకాన్ని కలిగించిందని చెప్పారు. గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారిందని మహేష్ గౌడ్ విశ్లేషించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని మరింత



పెంచాయని తెలిపారు. ప్రజలను నేరుగా కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేసే విధానం పార్టీ బలాన్ని పటిష్టం చేస్తోందని పేర్కొన్నారు. "సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి" అనే నినాదానికి ప్రజలు పట్టం కట్టారని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘన విజయం దీనికి స్పష్టమైన ప్రతీక అని మహేష్ గౌడ్ అన్నారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం గ్రామ పాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచిస్తోందని, పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా ప్రతిఫలించిందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని నిర్ణయాలు తీసుకుంటున్న తీరు తెలంగాణలో నూతన రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతోందని టీపీసీసీ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీపై మరింత బాధ్యతను పెంచిందని, గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల తొలి, రెండో, మూడో విడతల ఫలితాలు ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామీణ స్థాయిలో ఏర్పడిన అనుకూల వాతావరణానికి అద్దం పడుతున్నాయని, ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## జాతి నిర్మాణ స్ఫూర్తినివ్వని సంవాదాలు

'వందేమాతరం ఒక గీతం కాదు. జాతి నిర్మాణంలో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించేలా ప్రజలను పురిగొలిపే చైతన్య శక్తి అది. ఆత్మనిర్భర్ భారత్ కలను సాధించేందుకు ఆ గీతం ఎనలేని ప్రేరణ కలిగిస్తుంది..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. 'వందే మాతరం భారతదేశ ఆత్మ. ప్రతి భారతీయుడు దాన్ని సగర్వంగా గానం చేస్తాడు..' అని కాంగ్రెస్ నేత ప్రియాంకాగాంధీ అన్నారు. వందేమాతరం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల్లో ఆసక్తికరమైన చర్చ జరిగింది. ప్రతి రోజూ ఉభయ సభలు గందరగోళం మధ్య వాయిదా పడుతున్న తరుణంలో స్వాతంత్ర్యోద్యమంలో భారతీయులను ఉత్తేజపరిచి, అమర త్యాగాలకు స్ఫూర్తి కలిగించిన బంకించంద్రుని అజరామర గీతంపై పార్లమెంటులో చర్చ జరగడం ఒక సంతోషకరమైన పరిణామం. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరిట ఓట్ చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఈ శీతాకాల సమావేశాలను తొలి రెండు రోజులు అడ్డుకున్నాయి. ఆ తర్వాత వందేమాతరంపై ప్రతిపక్షాలు చర్చకు అంగీకరించినందుకు ప్రతిఫలంగా ప్రభుత్వం ఎన్నికల సంస్కరణలపై రెండు రోజుల పాటు చర్చకు ఆమోదించింది. ఆ విధంగా 'సర్'పై విపక్షాలు అభ్యంతరాలు లేవనెత్తేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. వందేమాతరం, ఎన్నికల సంస్కరణలపై ఇరు పక్షాలకు చెందిన నాయకులు వాడిగా, వేడిగా చర్చలు జరపడం పార్లమెంటు పట్ల ప్రజల ఆసక్తిని పెంచిందనే భావించాలి. పార్లమెంటు అనేదే చర్చలకు వేదిక. ప్రభుత్వం తలుచుకుంటే పార్లమెంటులో చర్చలు జరిగేందుకు ఆస్కారం ఉన్నదని ఈ సమావేశాలు నిరూపించాయి. వందేమాతరంపై చర్చ జరగడం వల్ల తమకు ప్రయోజనం ఉంటుందని బీజేపీ అగ్రనేతలు భావించడమే ఇందుకు కారణం. కోర్టుకు హామీ ఇచ్చినట్టు సాగునీటి పనులు చేపట్టాలంటే పర్యావరణ అనుమతులు సాధించాలి. అందుకు వీలుగా ప్రాజెక్టుకు 90 టీఎంసీల నికరజలాలను కేటాయిస్తూ జీవో జారీ చేసింది. డీపీఆర్ తయారుచేయించి కేంద్ర ప్రభుత్వానికి అనుమతుల కోసం పంపించింది. 2023, డిసెంబర్ నాటికి 7 కేంద్ర ప్రభుత్వ సంస్థలు అనుమతులు జారీ చేశాయి. అందులో అతి ముఖ్యమైనది కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నిపుణుల కమిటీ (ఈఏసీ) సిఫారసు. ఈఏసీ సిఫారసు ఉంటే పర్యావరణ అనుమతి జారీ చేయడం లాంచనమే. అయితే అధికార మార్పిడి జరిగిన వెంటనే కేంద్ర జలసంఘం 90 టీఎంసీల నీటి కేటాయింపులు చెల్లవని, అది ట్రిబ్యునల్ పరిధిలో ఉన్నదని సాకులు చెప్పి డీపీఆర్‌ను వాపస్ చేసింది. ప్రాజెక్టుకు హైడ్రాలజీ అనుమతి లేదన్న సాకుతో పర్యావరణ అనుమతి ప్రక్రియ కూడా ఆగిపోయింది. దీనివెనుక చంద్రబాబు హస్తం ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టుపై మొదటి నుంచి కిరికిరి పెట్టిందే చంద్రబాబు ప్రభుత్వం. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడి పెట్టి పర్యావరణ అనుమతులు సాధించి కాలువల తవ్వకం పనులు చేపట్టాల్సింది పోయి ఇప్పుడు నీటి కేటాయింపులను 45 టీఎంసీలకు తగ్గిస్తాం అనుమతించండని ప్రాధేయపడుతున్నట్టు సమాచారం. ఇదే జరిగితే ప్రాజెక్టు ప్రయోజనాలు సగానికి తగ్గిపోతాయి. డిండి ఎత్తిపోతల పథకానికి నీరందే పరిస్థితి ఉండదు. అధికార మార్పిడి తర్వాత ప్రాజెక్టు పరిస్థితి ఇది. ఎక్కడ వేసిన గొంగళి అన్నట్టయింది. తుమ్మిడిహట్టి బ్యారేజీ: తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఉంటే గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి ప్రాణహిత నీటిని తరలించగలిగేవాళ్లం. గ్రావిటీ ప్రాజెక్టును వదిలి కమీషన్ల కోసం బ్యారేజీని మేడిగడ్డకు తరలించి మూడు అదనపు లిఫ్ట్‌లు పెట్టారని గత ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోశారు. అంతేకాదు, తాము అధికారంలోకి వస్తే తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించి గ్రావిటీ ద్వారా నీటిని ఎల్లంపల్లికి తరలిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడిచాయి. బ్యారేజీ వద్ద తట్టెడు మట్టి తవ్వలేదు. గ్రావిటీ కాలువా తవ్వలేదు. ఇప్పుడేమో బ్యారేజీని 152 మీటర్లకు బదులు 150 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌తో నిర్మించి సుందిళ్ల బ్యారేజీకి నీటిని తరలిస్తామంటున్నారు. కాళేశ్వరం కూలిపోయిందంటున్న వారికి సుందిళ్ల బ్యారేజీ కాళేశ్వరంలో భాగం అని తెల్వదా? సుందిళ్ల బాగుంటే అదేరకమైన డిజైన్‌తో నిర్మించిన అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలు ఏం పాపం చేశాయి? 85 పిల్లర్లున్న మేడిగడ్డ బ్యారేజీలో కుంగినవి మూడు మాత్రమే. అన్నారం బ్యారేజీ సుందిళ్ల లెక్క సురక్షితంగా ఉన్నది. మేడిగడ్డను రిపేర్ చేసి ఉంటే మూడు బ్యారేజీలు ఇప్పటికే వినియోగంలోకి వచ్చి ఉండేవి. రెండేండ్లలో అటు తుమ్మిడిహట్టి కట్టలేదు. ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీరందివ్వలేదు. ఇటు మేడిగడ్డను రిపేర్ చేయలేదు. 150 మీటర్ల వద్ద తుమ్మిడిహట్టి బ్యారేజీని నిర్మిస్తామంటున్నారు. మరి ఈ ఎత్తుకు మహారాష్ట్రతో ఒప్పందం లేకుండా ముందుకుపోవడం సాధ్యమా? అట్లే బ్యారేజీకి ఎడమవైపున చాప్రాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉన్నది. దానిలో అడుగుపెట్టాలంటే జాతీయ వన్యప్రాణి బోర్డు నుంచి ముందస్తు అనుమతి పొందాలి. ఈ దిశగా ప్రభుత్వం ఏమైనా ప్రయత్నాలు

# పేరు మార్పుతో లాభమేంటి?



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని ప్రతిపాదించింది. 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్(గ్రామీణ్ - వీబీ జీరామ్‌జీ) బిల్లు-2025 పేరిట దాన్ని రూపొందించారు. ఇది సర్వత్రా చర్చనీయాంశమవుతున్న నేపథ్యంలో- ఉపాధి హామీ పథకాన్ని లోపరహితం చేయడమే 'వీబీ- జీరామ్‌జీ' లక్ష్యమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలగించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే, సర్కారీ వర్గాలు మాత్రం భిన్నాభిప్రాయం వ్యక్తంజేస్తున్నాయి. ఉపాధిహామీ తీసుకొచ్చిన ఈ రెండు దశాబ్దాల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. పేదరికం 25.7శాతం (2011-22) నుంచి 4.86శాతానికి (2023-24) పడిపోయిందని అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఎంపీసీఈ, నాబార్డ్ ఆర్ఈసీఎస్ఎస్ వంటి సర్వేల ప్రకారం దేశంలో వినియోగం, ఆదాయం, ఆర్థిక వనరుల లభ్యత పెరుగుతున్నాయి. సామాజిక రక్షణ, మెరుగైన అనుసంధానత, డిజిటల్ వనరుల అందుబాటు, విభిన్న జీవనోపాధుల కల్పనకు పాత చట్టం సరిపోదన్నది ప్రభుత్వ భావన. ప్రస్తుత పరిస్థితుల్లో 'నరేగా' స్థానంలో కొత్త చట్టం తీసుకురావడం అనివార్యమన్నది సర్కారు మాట!

### మెరుగుపరిస్తే సరిపోదా?

విపత్కర పరిస్థితుల్లో గ్రామీణ భారతం కడుపు నింపిన పథకంగా 'నరేగా' పేరుగాంచింది. కాలానికి తగినట్లు దాన్ని నవీకరిస్తే సరిపోతుంది కదా అన్న వాదనలున్నాయి. ఆ మేరకు పథకానికి చాలా మార్పులు చేసినా నిర్మాణాత్మక సమస్యల పరిష్కారం సాధ్యం కాలేదు. వాస్తవానికి మహిళల భాగస్వామ్యం, ఆధార్ అనుసంధానత, ఆధార్ ఆధారిత చెల్లింపులు, ఆస్తుల జియోట్యాగ్, ఈ-పేమెంట్స్, వ్యక్తిగత ఆస్తులు వంటివన్నీ పెరిగినా నిధుల దుర్వినియోగం కొనసాగుతోంది. డిజిటల్ హాజరు ఎగవేత జరుగుతోంది. చేసిన వ్యయాలకు, ఆస్తుల కల్పనకు మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. వీటిని సరిదిద్దాలంటే పూర్తిగా కొత్త పథకం తేవడమే మార్గమన్నది ప్రభుత్వ వర్గాల ఆలోచన. ప్రతిపాదిత కొత్త చట్టం పాత పథకంలోని నిర్మాణాత్మక లోపాలను సరిదిద్ది ఉపాధి, పారదర్శకత, ప్రణాళిక, జవాబుదారీతనాన్ని పెంచుతుందని అధికార యంత్రాంగం చెబుతోంది. ఇందులో పనిదినాల సంఖ్య వంద నుంచి 125కి పెరగడం వల్ల గ్రామీణ కుటుంబాలకు అధిక ఆదాయం లభిస్తుంది. గతంలో ఎలాంటి వ్యూహం లేకుండానే పనులు చేశారు. ఇప్పుడిక వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలకు అనుగుణంగానే పనులు ఉండాలి. ఇందులో భాగంగా జలభద్రత కల్పనకు ప్రాధాన్యమిస్తారు. గ్రామీణ మౌలిక వసతులను విస్తరిస్తూ, జీవనోపాధికి భరోసా కల్పించే సౌకర్యాలకు పెద్దపీట వేస్తారు. విపత్కర వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రత్యేక పనులను శాశ్వత ప్రాతిపదికన చేపడతారు. పనికొచ్చే ఆస్తుల సృష్టి, ప్రజల ఆదాయాల్లో పెరుగుదల వంటివి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. జలాధారిత పనులకు ప్రాధాన్యం ఇవ్వడంతో భూగర్భ జలాలు పెరుగుతాయి. గ్రామీణ ప్రాంతాలకు మార్కెట్‌ను అందుబాటులోకి తేవడంతోపాటు, వ్యాపార కార్యకలాపాలు పెంచేందుకు రహదారులు నిర్మిస్తారు. గిడ్డంగి సౌకర్యాలు, మార్కెట్లు ఏర్పాటవుతాయి. జలసంరక్షణ, వరద నీటి పారుదల, భూసంరక్షణకు అవసరమైన మౌలిక వసతుల కల్పన జరుగుతుంది. పనిదినాలు పెరిగి ఆదాయం పెరగడంతో వలసలు తగ్గుతాయని కేంద్రం ఆశిస్తోంది. అయితే, కొత్త చట్టం వల్ల రైతులకు ఒనగూడే లాభమేంటన్నది ప్రధానప్రశ్న! వ్యవసాయ సీజన్‌లో 60 రోజులపాటు పనులను నిలిపేయడంవల్ల రైతులకు కూలీల లభ్యత పెరుగుతుందన్నది సర్కారీ సమాధానం. కూలీరేట్లు, ఆహార ధరల నియంత్రణకు వీలవుతుందన్నది మరో ఆలోచన. జలాధారిత పనులతో నీటి లభ్యత పెరిగి బహుళ పంటలు సాగుకు వీలు చిక్కుతుంది. రహదారులు, గిడ్డంగులు, మార్కెట్ల అందుబాటుతో రైతులకు నష్టాలు తగ్గుతాయి. వరద నీటి కాలువలు, జల, భూ సంరక్షణ పనులతో పంటనష్టం తగ్గుతుందన్నది మరో ఆశాభావం. పథకం అమలు లేనప్పుడు కార్మికులు వ్యవసాయ పనులకు వెళ్లడంతో వారికి ఎక్కువ వేతనాలూ దక్కుతాయి. ఇక కూలీలకేమో కొత్త పథకంలో 25శాతం అదనపు పనిదినాలు లభిస్తాయి. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను ముందస్తుగా సిద్ధం చేయడం వల్ల ఎక్కడ ఏ పని జరిగేదీ ముందే తెలుస్తుంది. ఆధార్ ఆధారిత తనిఖీల ద్వారా డిజిటల్ చెల్లింపులతో వేతన మోసాలకు అడ్డుకట్ట పడుతుంది. ఆస్తుల సృష్టితో కూలీలకు ప్రయోజనం దక్కుతుంది. పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లింపు తప్పనిసరి కావడంతో ఉపాధికి చట్టబద్ధమైన రక్షణ ఉంటుంది.

### రాష్ట్రాలకు భారమా?

ఉపాధిహామీకి సంబంధించిన 23 రాష్ట్రాల్లో ఇటీవల ఓ పరిశీలన జరిగింది. చేసిన వ్యయాలకు తగినట్లుగా పనులు లేవని అందులో తేలింది. యంత్రాలతో పనులు చేయించినట్లు గుర్తించారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం హాజరును భారీస్థాయిలో బైపాస్ చేశారు. వందల కోట్ల రూపాయల దుర్వినియోగం, భారీ లీకేజీలు బయటపడ్డాయి. కొత్త చట్టంతో వీటికి అడ్డుకట్ట వేయాలన్నది కేంద్రం తలంపు. ఆ క్రమంలో మోసాలను కృత్రిమమేధ ఆధారంగా గుర్తిస్తారు. పథకం అమలు పర్యవేక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీలు ఉంటాయి. ప్రణాళికల ఆధారంగా పనులు చేపట్టడం వల్ల వాటిపై పంచాయతీల పర్యవేక్షణ పెరుగుతుంది. పనులను జీపీఎస్/మొబైల్ ఆధారంగా పర్యవేక్షిస్తారు. రియల్‌టైం ఎంఐఎస్ డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేస్తారు. చేపట్టిన పనులను ప్రతివారం వెల్లడిస్తారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఏటా రెండుసార్లు సామాజిక ఆడిట్లు నిర్వహిస్తారు. గ్రామీణ ఉపాధి కల్పన బాధ్యత స్థానిక ప్రభుత్వాలదే. అందువల్ల ఈ పథకానికి అయ్యే వ్యయంతోపాటు బాధ్యతనూ రాష్ట్రాలు ఇప్పుడు పంచుకోవాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణకు పరిమితమైతే, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యనిర్వహణ, జవాబుదారీతనానికి పూచీ వహించాలి. ఈ భాగస్వామ్య విధానం వల్ల నిధుల దుర్వినియోగం తగ్గుతుందన్నది ఓ అభిప్రాయం. కొత్త చట్టంవల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరుగుతుందా అన్నది కీలక సందేహం. అయితే, రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకునే ఇదంతా చేస్తున్నామని కేంద్రం చెబుతోంది. మొత్తమ్మీద కొత్త చట్టంతో ఆశించిన సానుకూల ఫలితాలు లభిస్తాయా అన్నది వేచిచూడాల్సిందే!

# ఆధిపత్యమే ఇండిగో పతనానికి కారణమా?




జాతీయ పౌర విమానయాన విధానాన్ని, విమాన ప్రయాణాన్ని ప్రజాస్వామ్యీకరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతలో ఉడాన్ కథ లోతుగా పాతుకుపోయింది. చెప్పులు ధరించి ప్రజలు విమానాలు ఎక్కడం తాను చూడాలనుకుంటున్నానని ఆయన ప్రముఖంగా వ్యాఖ్యానించారు, ఈ భావన మరింత సమ్మిళిత విమానయాన రంగం అనే దార్శనికతకు నాంది పలికింది. భారతదేశంలో పౌర విమానయాన పరిశ్రమను పునరుజ్జీవింపజేయడంలో ఉడాన్ పథకం కీలక పాత్ర పోషించింది. ఉడాన్ ఆలోచనకు దగ్గరగా ప్రజల్ని విమాన ప్రయాణానికి చేరువ చేసిన సంస్థగా ఇండిగో నిలిచింది.

### మసక బారిన ఇమేజ్

సామాన్యుల విమానయాన సంస్థగా పేరు తెచ్చుకున్న ఇండిగో, సకాలంలో రాకపోకలు సాగించే సేవలతో విస్తృత ఆదరణ పొందింది. కానీ ఏళ్ల తరబడి కష్టపడి నిర్మించుకున్న ఆ బ్రాండ్ ఇమేజ్ ఇటీవల కొంత మసకబారినట్టుగా కనిపిస్తోంది. ఇటీవల ఇండిగో తీవ్రమైన ఆపరేషనల్ సంక్షోభాన్ని ఎదుర్కొంది. పైలట్ల పని గంటలకు సంబంధించిన నిబంధనలు కఠినం కావడమే ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కొత్త మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ఇండిగో తడబడింది. దీంతో గత వారం రోజుల్లో సుమారు 2,000 విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చింది.

### పెద్ద కంపెనీల ఆధిపత్యం

భారత విమానయాన రంగం ప్రస్తుతం రెండు పెద్ద కంపెనీల ఆధిపత్యంలో ఉంది. మొత్తం మార్కెట్‌లో సుమారు 92 శాతం వాటా ఇండిగో, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ చేతుల్లోనే ఉంది. అంటే వాస్తవానికి కొద్ది సంస్థలే ఈ రంగాన్ని ఏలుతున్నాయి. ముఖ్యంగా చిన్న పట్టణాలను అనుసంధానించే సేవల్లో ఇండిగో ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. అదే సమయంలో విమాన ఇంధనం, విమానాలు, విమాన సర్వీసులపై ఉన్న భారీ పన్నులు కొత్త సంస్థలు రంగంలోకి రావడానికి అడ్డంకిగా మారుతున్నాయి.


### రియల్-టైమ్ సమాచారం

(ప్రాంతీయ కనెక్టివిటీ పథకం) విస్తరిస్తున్నప్పటికీ చిన్న విమానాశ్రయాలు నిధులు, కార్యాచరణ అడ్డంకులను ఎదుర్కొంటున్నాయి. చిన్న విమానయాన సంస్థలు మనుగడ కోసం కష్టపడుతున్నాయి . పైలట్‌లకు వెల్‌నెస్ ప్రోగ్రామ్‌లు, ఫ్యాటిగ్ మానిటరింగ్ సిస్టమ్‌లు పైలట్ శిక్షణ ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలి. ఎయిర్‌లైన్స్ సిబ్బంది ప్లానింగ్‌లో %ూ×% ఆధారిత షెడ్యూలింగ్ ఉపయోగించాలి ప్రయాణికులకు రియల్-టైమ్ సమాచారం అందించే యాప్‌లు తీసుకురావాలి. విమాన సర్వీసుల రద్దులపై పెనాల్టీ మెకానిజం తీసుకురావడం. ఎయిర్‌లైన్స్ బ్యాకప్ క్రూ %ు% బ్యాకప్ విమానాల వ్యవస్థను కలిగి ఉండాలి. చిన్న ఎయిర్‌లైన్స్‌కు పన్ను రాయితీలు ఇవ్వాలి.

### విమానయానానికి భరోసా ముఖ్యం

భారత్ ఇప్పుడు అమెరికా, చైనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌ను కలిగి ఉంది.. భారత పౌర విమానయాన రంగం కేవలం రవాణా వ్యవస్థ కాదు. ఇది దేశ ఆర్థిక వృద్ధి, ప్రాంతీయ సమగ్రత, గ్లోబల్ కనెక్టివిటీకి ఎంతో కీలకం. సవాళ్లు ఉన్నప్పటికీ, సమగ్ర సంస్కరణలు, సాంకేతిక ఆధునీకరణ, పర్యావరణ అనుకూల విధానాలు అమలు చేస్తే భారత విమానయాన రంగం స్థిరమైన, సమర్థవంతమైన, ప్రపంచ స్థాయి వ్యవస్థగా మారుతుంది. భవిష్యత్ విమానయాన రంగం పర్యావరణ అనుకూలత, ఇంధన సామర్థ్యం, హరిత సాంకేతికతలపై ఆధారపడి ఉంటుంది. ఈ దిశగా భారత్ ముందడుగు వేస్తే, స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుంది. ప్రయాణికులకు భరోసా ఉంటుంది

# ఆగమైపోతున్న సాగునీటి రంగం



భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి దేశ పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి. పేదరికం, ఆకలి, అవిద్య, అనారోగ్యాలు.. ఇట్లా ఏ ప్రజా జీవనరంగం తీసుకున్నా చాలా వెనుకబడి ఉన్న స్థితి. 70 శాతం జనాభా వ్యవసాయరంగం మీద ఆధారపడి ఉన్నారు. వ్యవసాయరంగాన్ని మొదట గాడిలో పెడితే తప్ప ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించలేమని ప్రధానమంత్రి నెహ్రూకు అవగాహన ఉన్నది. అందుకే తొలి మూడు పంచవర్ష ప్రణాళికల్లో ఆయన సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యాన్నిచ్చాడు. దేశవ్యాప్తంగా ప్రధాన నదులపై భారీ మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణానికి పునాదులు వేశాడు. భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, హీరాకుడ్, దామోదర్‌వ్యాలీ%ౌ% తదితర ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రోత్సాహకాలు అందించాడు. వీటిని ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించాడు. ఈ ప్రాజెక్టులన్నీ నిర్మాణం పూర్తిచేసుకొని సాగునీరు అందించడంతో 1975 నాటికల్లా దేశం ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి దేశంలో సరిగ్గా ఇటువంటి పరిస్థితులే నెలకొని ఉండేవి. ఒక స్పష్టమైన విజన్‌తో సాగునీటి వసతుల కల్పనతో పదేండ్లలో వ్యవసాయరంగంలో ఒక అనూహ్యమైన మార్పు సాధ్యమైంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సాగునీటిరంగంలో గుణాత్మకమైన అభివృద్ధి నమోదైంది. వాటి ఫలితాలు తెలంగాణ ప్రజల అనుభవంలోకి వచ్చాయి. ప్రధానమంత్రి నెహ్రూలాగానే హరిత తెలంగాణ నిర్మాణంలో సాగునీటి కల్పనే ప్రధాన చోదక శక్తి అని కేసీఆర్ ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత సాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రణాళికలు తయారు చేసుకున్నది. వృథాగా సముద్రం పాలవుతున్న గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ బీడు భూములకు మళ్లించడానికి చర్యలు తీసుకున్నది. రాష్ట్రం మొత్తంలో సుమారు 125 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలని, రాజకీయాలకతీతంగా అన్ని గ్రా మీణ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సకల మార్గాల ద్వారా కనీసం కోటి ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలిగించాలని సంకల్పించింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం బహుళ అంచెల వ్యూహాన్ని అనుసరించింది. 1. తెలంగాణ గ్రామీణ సామాజిక ఆర్థిక వ్యవస్థకు అనాది ఆధారాలుగా ఉన్న చెరువులను దశలవారీగా పునరుద్ధరించడం. 2. గత ప్రభుత్వాలు ప్రారంభించి అనేక కారణాల వల్ల పూర్తికాకుండా పెండింగ్‌లో పడిపోయిన ప్రాజెక్టులను పూర్తిచేసుకోవడం, వాటిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, ఇందిరమ్మ వరద కాలువ, రాజీవ్ దుమ్ముగూడెం ఇందిరా రుద్రంకోట ఎత్తిపోతల పథకాలు, దేవాదుల, కాంతనపల్లి ప్రాజెక్టులను, శ్రీరాంసాగర్ వరద కాలువ తెలంగాణ అవసరాలకు అనుగుణంగా రీ ఇంజినీరింగ్ చేసుకొని పూర్తిచేసుకోవడం. 3. గత ప్రభుత్వాలు ఆమోదించి అటకెక్కించిన పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను సమీక్షించి తెలంగాణ అవసరాలకు అనుగుణంగా రీ ఇంజినీరింగ్ చేసుకోవడం, ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసి నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించడం. 4.గత ప్రభుత్వాల కాలంలో నిధులు లేక, నిర్వహణ లేక నిర్లక్ష్యానికి గురికాబడి శిథిలమైపోయిన పాత సాగునీటి ప్రాజెక్టుల కాలువల వ్యవస్థను ఆధునికీకరించి పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించడం. 5. వాగుల పునరుజ్జీవన పథకంలో భాగంగా ఉపనదులు, పెద్ద వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువులను మేజర్, మీడి యం ప్రాజెక్టుల కాల్వలతో అనుసంధానం చేయడం. గడిచిన పదేండ్ల కాలంలో ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా వ్యవసాయ రంగంలో పంటల ఉత్పత్తి గణనీయంగా పెరిగిపోయి రాష్ట్ర జీడీపీ పెరుగుదలకు దోహదం చేసింది. సాగునీటి సౌకర్యాల కల్పనతో పాటు రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటు, రైతు భరోసా, రైతు బీమా, పంటల కొనుగోళ్లకు పటిష్ఠమైన మార్కెటింగ్ వ్యవస్థ, పంటలకు గిట్టుబాటు ధరలు, సమయానికి ఎరువుల సరఫరా%ౌ% ఇట్లా వ్యవసాయ రంగానికి అన్నిరకాల ప్రోత్సాహం లభించడంతో వ్యవసాయరంగం నుంచి ఆదాయం పొందే రాష్ట్రాలలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది. వరి ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ రాష్ట్రాన్ని అధిగమించింది. ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల తరబడి కొనసాగిన వ్యవసాయ సంక్షోభం సమసిపోయింది. రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గిపోయాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వారి గణాంకాలు తేల్చాయి. గ్రామాలలోనే ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పట్టణాలకు, ఇతర రాష్ట్రాలకు ప్రజల వలసలు తగ్గిపోయాయి. వలసపోయిన ప్రజలు తిరిగి గ్రామాలకు చేరుకున్నారు. తెలంగాణలో వ్యవసాయం దండుగ అన్న స్థితి నుంచి వ్యవసాయం పండుగ అన్న స్థితికి ఎదిగింది. ప్రాజెక్టుల నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ప్రతీఘాత శక్తులు ఎన్ని అడ్డంకులు కల్పించినా వాటిని అధిగమించి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేసింది. వాటి ఫలితాలు వ్యవసాయం, తాగునీరు, పశువుల పెంపకం, మత్స్య పరిశ్రమ, ఉద్యానవనాలు, పర్యాటకం, అటవీ పర్యావరణ పునరుద్ధరణ తదితర అనుబంధ రంగాలలో ప్రతిఫలిస్తున్నది. మొత్తంగా రాష్ట్ర ఆర్థిక, సామాజిక వికాసానికి దోహదం చేస్తున్నది. ఈ ఉజ్వల ప్రస్థానానికి 2023 డిసెంబర్‌లో జరిగిన అధికార మార్పిడి తర్వాత ఒక్కసారిగా బ్రేక్ పడింది. గత ప్రభుత్వం పూర్తిచేసిన ప్రాజెక్టుల నిర్వాహణ కుంటుపడింది. చెరువులు, చెక్‌డ్యాంల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. పాక్షికంగా పూర్తయిన ప్రాజెక్టుల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు మిగిలిపోయింది. పాలమూరు- రంగారెడ్డి, డిండి, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులో పురోగతి శూన్యం. ప్రకృతి వైపరీత్యం వల్లనో, కుట్రల వల్లనో కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ రెండేండ్లు అయినా ముందుకుసాగలేదు. ఈ కాలమంతా విచారణల పేరుతో ప్రస్తుత ప్రభుత్వం కాలయాపన చేసిందే తప్ప పునరుద్ధరణకు పక్కా చర్యలు తీసుకున్నది లేదు. తుమ్మిడిహట్టి బ్యారేజీ కట్టి తీరుతామని,

## యాదాద్రి భువనగిరి జిల్లాలో రేపు కేటీఆర్ పర్యటన...



యాదాద్రి. **ఆకాంక్ష డిసెంబర్ 17:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించనున్నారు. ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను ప్రత్యక్షంగా కలిసి అభినందించి సన్మానం చేయనున్నారు.గ్రామస్థాయి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పర్యటనను కేటీఆర్ చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌లను ఉత్సాహపరిచి, వారి సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయాలని కేటీఆర్ భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఖానాపూర్, షాద్‌నగర్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో పర్యటించిన కేటీఆర్ అక్కడ గెలుపొందిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను కలిసి అభినందించారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల అభ్యున్నతి, ప్రజాసేవలో నాయకుల పాత్రపై ఆయన దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే.యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న ఈ పర్యటనకు పార్టీ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. కేటీఆర్ పర్యటనతో జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంటుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్‌లో ట్రాఫిక్ చలాన్ల లంచాల బాగోతం..

### డ్రంక్ అండ్ డ్రైవ్ చలాన్లు క్లియర్ చేసేందుకు అవినీతి ఆరోపణలు%?

### ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావు బదిలీ...



హైదరాబాద్. **ఆకాంక్ష డిసెంబర్ 17:** హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్ ట్రాఫిక్ విభాగంలో అవినీతి ఆరోపణలు కలకలం రేపాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో విధించిన చలాన్లను మాఫీ చేయడానికి లంచాలు తీసుకుంటున్నారనే పలు ఫిర్యాదులు అందడంతో జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావుపై బదిలీ వేటు పడింది. ఈ అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనర్, ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నర్సింగరావుతో పాటు ఎస్సై అశోక్, హెూంగార్డ్ కేశవులు, కోర్టు కానిస్టేబుల్ సుధాకర్‌లను కూడా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చలాన్లను రద్దు చేయడం, కేసులను తేలికపరచడం పేరుతో పెద్ద మొత్తంలో లంచాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీస్ శాఖ వర్గాలు వెల్లడించాయి. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్రాథమిక విచారణలో లభించిన సమాచారం ఆధారంగా ఉన్నతాధికారులు కఠిన నిర్ణయం తీసుకున్నారు.పోలీస్ శాఖలో అవినీతిని ఏమాత్రం సహించబోమని సీపీ సజ్జనర్ స్పష్టం చేశారు. విధుల్లో పారదర్శకత, ప్రజల నమ్మకం కాపాడడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇటీవల కూడా అవినీతి ఆరోపణలతో ఇద్దరు ఏసీపీలతో పాటు నలుగురు ఇన్‌స్పెక్టర్లపై కఠిన చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, అక్రమాలకు పాల్పడితే ఎంతటి అధికారి అయినా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఘటనతో ట్రాఫిక్ అమలు వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలు మరింత బలపడగా, అవినీతిపై ఉక్కుపాదం మోపుతామని పోలీస్ ఉన్నతాధికారులు మరోసారి స్పష్టం చేయడంతో శాఖలో సంస్కరణలపై ఆశలు వ్యక్తమవుతున్నాయి.

## రామగుండంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే పై ఆరోపణలు...

### బిఆర్ఎస్ లో ఉన్న మూడు గ్రూపులు కలిసి రండి ప్రజల మధ్య అభివృద్ధి పై చర్చిద్దాం..

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రమేష్, పెద్దపల్లి ప్రకాష్...




గోదావరిఖని **ఆకాంక్ష డిసెంబర్ 17:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్‌లు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులపై విశ్వాసం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని, ప్రజల నుంచి ఎమ్మెల్యేకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కొందరు విమర్శలు చేస్తున్నారని వారు అన్నారు.బీఆర్ఎస్ పార్టీలోనే మూడు నుంచి నాలుగు గ్రూపులు ఉన్నాయని, అంతర్గత విభేదాల కారణంగానే ఆ పార్టీ నేతలు ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే విడుదల చేసిన చార్జిషీట్‌కు తాము పూర్తి స్థాయిలో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అయితే ఆ చార్జిషీట్‌లో తమకు సంబంధించిన అసలు అంశాలే లేవని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.గోదావరిఖనిని ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని, విద్యా రంగంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో వారానికి ఒకసారి వీడియోలు పెట్టి విమర్శలు చేసే వారు ఉంటే, బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ముగ్గురు కలిసి ప్రజల మధ్యకు వచ్చి అభివృద్ధి పనులపై చర్చ జరిపితే నిజం తేలుతుందని పేర్కొన్నారు.నగరంలో జరిగిన కూల్చివేతల వల్ల వ్యాపారులకు ఎలాంటి నష్టం కలగలేదని, ముఖ్యంగా చిరు వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాలేదని వారు స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల ఫలితాలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రామగుండం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు.ప్రజలంతా అభివృద్ధిని గమనిస్తున్నారని, వచ్చే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలబెడతామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్, సింహాచలం, నసీముద్దీన్, బాల రాజ్ కుమార్, సాంబమూర్తి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మారుపేర్ల సమస్యపై ఆర్జీ-1 గనుల్లో వినూత్న నిరసన..



గోదావరిఖని.**ఆకాంక్ష డిసెంబర్ 17:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా కొనసాగుతున్న 'మారుపేర్ల' (అలియాస్ నేమ్స్) సమస్యను వెంటనే పరిష్కరించి, అర్హులైన వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని రామగుండం పరిధిలోని ఆర్జీ-1 ఏరియాలో బాధితులు తీవ్ర నిరసన చేపట్టారు. ఆర్జీ-1 ప్రాంతంలోని 1వ, 3వ ఇంక్లైన్ గనుల వద్ద గనుల గోడలపై వాల్‌పేపర్ స్టిక్కర్లు అతికిస్తూ తమ ఆవేదనను వినూత్నంగా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మారుపేర్ల కార్మికుల పిల్లలు మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి బాధితులకు అండగా ఉంటామని, అధికారంలోకి వచ్చిన వెంటనే మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఆ హామీలు అమలుకాకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏళ్ల తరబడి ఉద్యోగాలు లేకుండా జీవనం సాగించడం వల్ల ఆర్థిక కష్టాలు, కుటుంబ పోషణ భారం పెరిగిపోయిందని, ఈ పరిస్థితి తమను తీవ్రమైన మానసిక ఒత్తిడికి, అనారోగ్య సమస్యలకు దారితీస్తోందని తెలిపారు. సమస్య పరిష్కారానికి గతంలో పలుమార్లు ధర్నాలు, నిరసనలు, చిన్నపాటి సమ్మెలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం గానీ, సింగరేణి యాజమాన్యం గానీ స్పందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గనుల్లో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. అందరూ కలిసి ఐక్యంగా పోరాడితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకంతో గనుల గోడలపై స్టిక్కర్లు అతికించి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మారుపేర్ల సమస్యను పరిష్కరించి అర్హులైన వారసులకు ఉద్యోగాలు కల్పించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లక్క శ్రావణ్ గౌడ్, దన్నాడ రాజు, సదానందం, ఒంప్రకాశ్, అరవింద్, సాయికిరణ్, డిష్ బాబు, ఈర్ల రాజయ్య, సందీప్, శ్రీనివాస్, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో కానిస్టేబుల్ ఆత్మహత్య...



ఓదెల.**ఆకాంక్ష డిసెంబర్ 17:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. కొమిరే గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శివాజీ (35) పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శివాజీ ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా పోలీస్ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. స్థానికులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, శివాజీ తన స్వంత వ్యవసాయ పొలంలో పురుగుమందు తాగినట్లు గుర్తించారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతడిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే శివాజీ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడు శివాజీకి భార్య, కుమారుడు ఉన్నారు. ఈ ఘటనతో కొమిరే గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే శివాజీ ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇప్పటికీ తెలియరాలేదు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శివాజీ మృతికి గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన సర్పంచ్ ను సన్మానించిన రిటైర్డ్ ఐజి...

రామగిరి.**ఆకాంక్ష డిసెంబర్ 17:** రామగిరి మండలం రత్నాపూర్ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీ రావును రిటైర్డ్ ఐజి సుంకరి బాలకిషన్-శ్యామల ఘనంగా సన్మానించారు. హైదరాబాదులో నివాసం ఉండే తన సొంత గ్రామం రత్నాపూర్ వచ్చిన సందరేగా సర్పంచ్ ను శాలువా పూలమాలతో సత్కరించారు. గ్రామాభివ ృద్ధికి పూర్తిస్థాయిలో తన సహకారం అందిస్తానని అన్నారు. గ్రామాభివ ృద్ధికి, ప్రజలకు అండగ ఎప్పుడు ఉండాలని ఆయన సూచించారు.



## నేత్రదాత ముద్దసాని రాజయ్యకు ఘన నివాళి...సంస్మరణ సభ



ఓదెల. **ఆకాంక్ష డిసెంబర్ 17:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత ముద్దసాని రాజయ్య సంస్మరణ సభను ఆయన కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం రాజయ్య నివాసంలో జరిగిన ఈ కార్యక్రమానికి సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కొండ్ర వేణు నాయకత్వం వహించారు.సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ బొంగోని లింగమూర్తి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి హాజరై, నేత్రదానం, అవయవదానం, శరీరదానాల ప్రాముఖ్యతపై బంధుమిత్రులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సమాజ హితం కోసం నేత్రదానం ఎంతటి గొప్ప సేవో వివరించారు.నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత ముద్దసాని రాజయ్య సేవలను కొనియాడుతూ, ఆయన భార్య మొండమ్మతో పాటు కుమారులు%--%కోడళ్లు కుమారస్వామి%--%రమాదేవి, రమేష్%--%సరిత,క్రాంతి%--%సుమలతలకు జ్ఞాపికలను అందజేసి ఘనంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల ప్రతినిధులు క్యాతం మల్లేశం, మేరుగు సారంగం, బొంగోని సదానంద లింగారెడ్డి, తీర్థాల శ్రీనివాస్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు రామక ృషా?రెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి పాల్గొని నేత్రదానం చేసిన కుటుంబానికి క ృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు. సమాజానికి మార్గదర్శకంగా నిలిచే ఇలాంటి సేవలు మరింత విస్తరించాలని వారు ఆకాంక్షించారు.

## పంచాయతీ ఎన్నికల అనంతరం రాజకీయ ఉద్రిక్తతలు...

### కాంగ్రెస్ గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల దాడి...



జనగామ.**ఆకాంక్ష డిసెంబర్ 17:** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని తీగరం గ్రామంలో స్థానిక పంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బేతు కుమారస్వామి విజయం సాధించడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ ఫలితాన్ని జీరి?ంచుకోలేని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆగ్రహానికి లోనయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో తీగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి కటారి పాపారావు వేణు రావు అనుచరులు, బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు సమాచారం. దాడుల సమయంలో తీవ్ర గందరగోళం ఏర్పడగా, పరస్పర ఆరోపణలతో గ్రామం ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనలో పోగు శ్రీనివాస్ తీవ్ర అస్వస్థతకు గురై స్ప ృహ తప్పి కూలిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. అయితే ఎన్నికల సందరరేగా పోలీసులు తమపై దౌర్జన్యంగా వ్యవహరించారని కొందరు ఆరోపణలు చేశారు. ఘటన స్థలంలో ఉద్రిక్తతలు కొనసాగడంతో భద్రతా చర్యలను పోలీసులు కట్టుదిట్టం చేశారు. పరిస్థితి మరింత దిగజారకుండా ఉండేందుకు అదనపు బలగాలను మోహరించారు.ఈ ఘటనపై ఇరు పార్టీల నాయకులు పరస్పరంగా ఆరోపణలు చేసుకుంటున్నారు. ఎన్నికల ఫలితాల కారణంగా గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. తీగరం గ్రామంలో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో వేగంగా పూర్తిచేయాలి...

### అదనపు కలెక్టర్ జె. అరుణ...



గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 17:** గోదావరిఖనిలో చేపడుతున్న అభివ ృద్ధి పనులు నాణ్యతతో పాటు నిరీ?త కాలవ్యవధిలో వేగంగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఎఫ్ఏసీ జె. అరుణ ఆదేశించారు. బుధవారం గోదావరిఖని నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఆమె అభివ ృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రారంభించిన ప్రతి అభివ ృద్ధి పనిని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించేందుకు అవసరమైన కార్మికులు, యంత్రాలు, నిర్మాణ సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని కాంట్రాక్టర్లను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పనులు ప్రారంభించడంలో లేదా పూర్తి చేయడంలో జాప్యం చేసే కాంట్రాక్టర్లకు ముందుగా నోటీసులు జారీ చేసి, తగిన కారణాలు లేకుండా ఆలస్యం చేసినట్లు నిర్ధారణ అయితే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని స్పష్టంగా తెలిపారు.నగరంలో రహదారుల అభివ ృద్ధి, వెడల్పు పనులు నిరాటంకంగా కొనసాగేందుకు అడ్డంకులుగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనుల నిర్వహణ జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ఇ గురువీర, ఈఈ పీవీ రామన్, ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్‌తో పాటు డీఈలు, ఏఈలు తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా మంథని మానేరు ఉద్ధృత...

### నీటి ప్రవాహం పెరగడంతో కొట్టుకుపోయిన చెక్‌డ్యామ్..



మంథని. **ఆకాంక్ష డిసెంబర్ 17:** పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవిసోమనపల్లి గ్రామ పరిధిలోని మానేరు నదిలో బుధవారం అకస్మాత్తుగా నీటి ప్రవాహం పెరగడంతో చెక్‌డ్యామ్ పూర్తిగా కొట్టుకుపోయిన ఘటన కలకలం రేపింది. గత ప్రభుత్వ హయాంలో రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చెక్‌డ్యామ్‌ను నిర్మించగా, తాజా వరద ఉద్ధ ృతికి అది తట్టుకోలేక కూలిపోయినట్లు స్థానికులు తెలిపారు.మానేరు నదిలో ఒక్కసారిగా నీటి మట్టం పెరగడంతో చెక్‌డ్యామ్ నిర్మాణ భాగాలు ప్రవాహంలో కలిసి పోయాయి. దీంతో చెక్‌డ్యామ్ ద్వారా నిల్వ అయ్యే నీటిపై ఆధారపడిన పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి అవసరాలకు కీలకంగా ఉన్న ఈ నిర్మాణం కూలిపోవడం వల్ల రాబోయే రోజుల్లో వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని వారు చెబుతున్నారు.ఈ ఘటనపై గ్రామంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టర్ల నాసిరకం పనితనం కారణంగానే చెక్‌డ్యామ్ కూలిపోయిందని కొందరు ఆరోపిస్తుండగా, అధికారుల పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని మరికొందరు అంటున్నారు. మరోవైపు గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో విధ్వంస చర్యలు జరిగి ఉండవచ్చన్న అనుమానాలకూ గ్రామస్తులు తావిస్తున్నారు. చెక్‌డ్యామ్ నిర్మాణానికి వెచ్చించిన ప్రభుత్వ నిధులు పూర్తిగా నీళ్లపాలయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న సంబంధిత శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. చెక్‌డ్యామ్ ఎలా కొట్టుకు పోయిందన్న అంశంపై ప్రాథమిక విచారణ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణ నాణ్యత, వరద తీవ్రత, ఇతర కారణాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉండగా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## చందుర్తి మండలం తిమ్మాపూర్‌లో మైనర్ బాలిక అదృశ్యం...

రాజన్న సిరిసిల్ల.**ఆకాంక్ష డిసెంబర్ 17:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక అద ృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్ల లక్ష్మి%--%అంజయ్య దంపతుల కుమార్తె మంగళవారం ఉదయం ఇంటి నుంచి బస్సు ఎక్కి వేములవాడ వైపు వెళ్లింది. అయితే అనంతరం ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో బాలిక తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. బాలిక ఆచూకీపై సమాచారం ఉన్నవారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్సై కోరారు.

## గోవింద క్షేత్ర ధనుర్మాస కరపత్రం విడుదల చేసిన శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి..



నాగర్ కర్నూల్. **ఆకాంక్ష డిసెంబర్ 17:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డులో గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం(గోవింద క్షేత్రం) లో జరిగే శ్రీ విశ్వవాసు నామ సంవత్సర ధనుర్మాస ప్రత్యేక పూజల కరపత్రంను నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి బుధవారం నాడు క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విషు?మూర్తి కటాక్షం కొరకు గోదాదేవి అమ్మవారిని ఈ ధనుర్మాసంలో విశేషంగా కోలవాలని, భక్తులకు ఆలయ కమిటీ వారు తగు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ నెలలో జరిగే వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం,ఏకాదశి, ఆంగ్ల సంవత్సరం, పౌర?మి వేడుకలు, కుడారై ప్రసాదఉత్సవం, గోదాదేవి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా భక్తుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తీగల సునేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలరాజ్, రమణ కుమార్, సుధీర్, బాలక ృష? ,దశరథం, ప్రసాద్, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# BSNL నుంచి న్యూ ఇయర్ గిఫ్ట్.. ఒక నెల ఫ్రీ ఇంటర్నెట్.. అతి చవక ధరకే కనెక్షన్




sబీఎస్ఎన్ఎల్ తమ కస్టమర్లకు న్యూ ఇయర్ ఆఫర్ తీసుకొచ్చింది. అతి తక్కువ ధరకే హై స్పీడ్ వైఫై ప్లాన్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్‌తో అత్యంత చౌక ధరకే ఇంటర్నెట్ సౌకర్యం పొందవచ్చు. అలాగే అతి తక్కవ ధరలో టీవీ ఛానెల్స్ వీక్షించే ప్లాన్ కూడా తెచ్చింది. కేంద్ర ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ మొబైల్ నెట్‌వర్క్ సేవలే కాకుండా బ్రాడ్‌బ్యాండ్ సేవలు కూడా అందిస్తున్న విషయం తెలిసిందే. చౌకైన ధరలకే వైఫై ప్లాన్లను అందిస్తోంది. ప్రైవేట్ బ్రాడ్‌బ్యాంక్ ప్లాన్ల ధరలు అధికంగా ఉంటాయి. రూ.500 నుంచి వైఫై ప్లాన్లు ప్రారంభమవుతాయి. కానీ బీఎస్ఎన్ఎల్ తక్కువ ధరలో హైస్పీడ్ బ్రాడ్‌బ్యాంక్ కనెక్షన్లను అందిస్తోంది. దీంతో బీఎస్ఎన్ఎల్ వైఫై కనెక్షన్ తీసుకునేవారి సంఖ్య పెద్ద మొత్తంలో ఉంటుంది. ఎప్పటికప్పుడు బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లపై ఆఫర్లు ప్రకటిస్తున్న బీఎస్ఎన్ఎల్.. న్యూఇయర్ సందర్భంగా బంపర్ ఆఫర్ ప్రకటించింది.

### రూ.399కే బేసిన్ ప్లాన్

బీఎస్ఎన్ఎల్ తాజాగా రూ.399కే బేసిక్ ఫైబర్ ప్లాన్ తీసుకొచ్చింది. ఈ ప్లాన్ తీసుకున్నవారికి తొలి నెల ఫ్రీగా సర్వీస్ లభిస్తుంది. ఇక తర్వాత మూడు నెలల పాటు వైఫై రీఛార్జ్‌పై రూ.100 డిస్కౌంట్ అందిస్తుంది. ఈ ప్లాన్‌లో 60 ఎంబీపీఎస్ వరకు ఇంటర్నెట్ స్పీడ్ లభించడంతో పాటు నెలకు 3300 బీజీ డేటా పొందవచ్చు. 18004444 నంబర్‌కు వాట్సప్ ద్వారా '%ంఱ% అని మెస్సేజ్ పంపడం ద్వారా మీరు ఈ ప్లాన్ పొందవచ్చు. గతంలో ఈ ప్లాన్ ధర రూ.499 ఉండగా.. ఇప్పుడు న్యూ ఇయర్ ఆఫర్ కింద రూ.399కి తగ్గించారు. 3300జీబీ వరకు 60 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ స్పీడ్ వస్తుంది. ఆ తర్వాత 4 ఎంబీపీఎస్ స్పీడ్ పొందవచ్చు.

### రూ.61 రీఛార్జ్‌తో వెయ్యి ఛానెల్స్

ఇక బీఎస్ఎన్ఎల్ ప్రీమియమ్ ప్యాక్ తీసుకొచ్చింది. దీని ద్వారా సెటాప్ బాక్స్ అవసరం లేకుండా టీవీ ఛానెల్స్ చూడవచ్చు. కేవలం రూ.61 రీఛార్జ్‌తో వెయ్యి ఛానెల్స్ చూడవచ్చు. అలాగే రూ.151తో లైట్ ప్లే హెచ్‌డీ ప్లాన్ అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మీరు హెచ్‌డీ ఛానెల్స్‌ను చూడవచ్చు. ఈ సర్వీస్ యాక్టివ్ చేసుకోవాలంటే 1800 444 నెంబర్‌కు వాట్సప్ ద్వారా మెస్సేజ్ చేయాలి.

## కేంద్రం కీలక నిర్ణయం.. మారనున్న ఇన్‌కమ్ ట్యాక్స్ రూల్స్.. అమల్లోకి కొత్త ఐటీ చట్టం




కొత్త ఐటీ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తోంది. 1961లో అప్పటివరకు ఉన్నవాటిల్లో మార్పులు చేసి కొత్త చట్టం అమల్లోకి తెచ్చారు. ఇప్పుడు వాటిల్లో కూడా మార్పు చేసి సరికొత్త చట్టం తీసుకురానున్నారు. వచ్చే ఏడాది నుంచి ఈ చట్టం అమలు చేయనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 19వ తేదీ వరకు జరగనున్న సమావేశాల్లో పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించనుంది. మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకొచ్చే కీలక బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో కొత్త ఆదాయపు పన్ను చట్టం ఎప్పటినుంచి అమలు చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఆదాయపు పన్ను చట్టం 2025 ఇప్పటికే పార్లమెంట్ ఆమోదం పొందగా.. కొత్త ఏడాది ఏప్రిల్ నుంచి అమల్లోకి రానుంది. ఈ చట్టంలో ఏవేం ప్రత్యేకలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.


### సెక్షన్లు తగ్గింపు

గతంలో ఆదాయపు పన్ను చట్టంలో ఉన్న 47 చాప్టర్లను 23కి తగ్గించారు. అలాగే 819 సెక్షన్లను 536కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇక షెడ్యూల్ సంఖ్య 16కి పరిమితం చేశారు. సెక్షన్ 10లో ఉన్న అన్ని మినహాయింపులను షెడ్యూల్స్‌లో చేర్చారు. వాడుకలో లేని పదాలను ఇప్పుడు తొలగించారు. ఇక ఇప్పటివరకు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించేటప్పుడు ఆర్థిక సంవత్సరం సెలక్ట్ చేసేటప్పుడు కన్‌ఫ్యూజన్ ఉండేది. అస్సెస్మెంట్ ఇయర్, ఫైనాన్సియల్ ఇయర్ వంటివి ఉండేవి. వీటి విషయాల్లో చాలా తికమక ఉండేది. కానీ ఇక నుంచి పన్ను సంవత్సరం అనేది పదం ఉపయోగించన్నారు. ఇక టీడీఎస్ అన్ని అంశాలను ఒకే సెక్షన్‌లో చేర్చారు. అలాగే ఇప్పటివరకు ఐటీ రైడ్స్ అంటే ఆఫీసులు, ఇళ్లు వాటిని ఎంచుకునేవారు. ఇకపై ఈమెయిల్స్, సోషల్ మీడియా అకౌంట్లు, క్లౌడ్ సర్వర్లు అనన్నీ చెక్ చేయనున్నారు.

### పాత పదజాలానికి ఎండ్ కార్డ్

ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉపయోగించే పాత పదజాలానికి బదులు ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త పదజాలాన్ని అందుబాటులోకి తెచ్చారు. అలాగే క్రిప్టో, వర్చువల్, డిజిటల్ కరెన్సీకి కూడా హక్కులు వచ్చేలా కొత్త ఐటీ చట్టం రూపొందించారు. ఇక ఐటీ అధికారులకు రైడ్స్ విషయంలో విస్తృత అధికారులు కల్పించారు. ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ఐటీ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నారు.

## యూపీఐ యాప్స్ వాడేవారికి హెచ్చరిక.. ఇలాంటివి జరిగితే డబ్బులు పంపించకండి..




ఇటీవల సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు వినూత్న పద్దతుల్లో జనాల్ని మోసం చేస్తున్నారు. యూపీఐ యాప్స్‌లో నకిలీ అకౌంట్లను సృష్టించి మోసం చేస్తున్నారు. దీంతో యూపీఐ యాప్స్‌లో ఎవరికైనా తెలియని వ్యక్తికి డబ్బులు పంపించేటప్పుడు జాగ్రత్తలు అవసరం. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. అన్నీ సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చేశాయి. ఏ సర్వీస్ కావాలన్నా మొబైల్ ద్వారా ఇంటి నుంచే చేసుకునే వెసులుబాటు లభించింది. టెక్నాలజీని ఉపయోగించుకోవడంలో బ్యాంకింగ్ రంగం ముందు వరుసలో ఉంది. కస్టమర్లను ఆన్‌లైన్ ద్వారా అన్నీ సేవలు అందిస్తున్నాయి. అకౌంట్ ఓపెనింగ్ దగ్గర నుంచి నగదు లావాదేవీలు, క్రెడిట్ కార్డు, లోన్ సేవలు అన్నీ ఆన్‌లైన్ ద్వారానే అందిస్తున్నాయి. దీని వల్ల బ్యాంక్‌కు వెళ్లి క్యూలైన్‌లో నిల్చోవాల్సిన అవసరం తప్పింది. మొబైల్ నుంచి సులువుగా బ్యాంక్ సేవలన్నీ పొందుతున్నారు. ఇక యూపీఐ రాకతో డిజిటల్ ట్రాన్సాక్షన్లు మరింతగా పెరిగాయి. ఒక నిమిషంలోనే ఎవరికైనా నగదు పంపించుకోవడం లేదా స్వీకరించడం, బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం లాంటి ఫీచర్లు ఉండటంతో యూపీఐ యాప్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. డిజిటల్ లావేదేవీలు పెరిగిన క్రమంలో సైబర్ నేరగాళ్లు తమ మోసాలకు దీనిని అడ్డాగా మార్చుకుంటున్నారు. ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతూ సులువుగా డబ్బులు కొట్టేస్తున్నారు. బ్యాంక్ ఓటీపీలు, కేవైసీ అప్డేట్, యూపీఐ యాప్స్ పేరుతో లక్షల సొమ్ము కొల్లగోడుతున్నారు. డిజిటల్ పేమెంట్ మోసాల బారిన పడి దేశంలో లక్షల మంది తమ సొమ్మును

## ఐసీఐసీఐ కస్టమర్లకు బిగ్ అలర్ట్.. జనవరి నుంచి కొత్త రూల్స్.. వాటిపై అదనంగా ఛార్జీలు..




ఐసీఐసీఐ క్రెడిట్ కార్డు వాడుతున్నారా..? అయితే మీకు అలర్ట్. జనవరి నుంచి ట్రాన్సాక్షన్లు, రివార్డ్ పాయింట్లు, సర్వీస్ ఛార్జీలపై పలు మార్పులు చోటుచేసుకోనున్నాయి. జనవరి 15 నుంచి ఈ కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. దీంతో క్రెడిట్ కార్డ్ వాడేవారు ముందే తెలుసుకోండి.. త్వరలో న్యూ ఇయర్ వస్తుండటంతో బ్యాంకులు తమ సర్వీసులకు సంబంధించి పలు మార్పులు చేస్తున్నాయి. బ్యాంకింగ్ సర్వీసులపై కొత్త ఏడాది నుంచి కొత్త రూల్స్‌ను అమలు చేసేందుకు రెడీ అవుతున్నాయి. క్రెడిట్ కార్డ్, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, యూపీఐ ఛార్జీలకు సంబంధించి కొత్త మార్పులు తీసుకొచ్చేందుకు బ్యాంకులు రెడీ అవుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోనే ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్ తమ కస్టమర్లకు కీలక ప్రకటన విడుదల చేసింది. ఐసీఐసీఐ కోరల్ రూపే క్రెడిట్ కార్డ్ ఉపయోగించేవారికి క్రెడిట్ కార్డు ఛార్జీలు, రివార్డ్ పాయింట్స్‌లో పలు మార్పులు చేసింది.

### కొత్త ఛార్జీలు

క్రెడిట్ కార్డు ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లపై విధించే ఛార్జీలలో మార్పులు చేసింది. డ్రీమ్11, రమ్మీ కల్చర్, జంగ్లీ, %వీూ% వంటి ప్లాట్‌ఫామ్‌లలో నిర్వహించే లావాదేవీలపై 2 శాతం ఛార్జీ విధించనుంది. అలాగే అమెజాన్ పే,పేటీఎం, మోబిక్విక్, ఫ్రీఛార్జ్, ఓలా మనీ లాంటి థర్డ్ పార్టీ వాలెట్లలో క్రెడిట్ కార్డుల నుంచి డబ్బులు యాడ్ చేయాలంటే చార్జీలు విధించనుంది. రూ. 5 వేల కంటే ఎక్కువ నగదు ట్రాన్సక్షన్లపై 1 శాతం ఛార్జీ వసూలు చేయనుంది. ఇక ట్రాన్స్‌పోర్టేషన్ మర్చంట్ కేటగిరీ కోడ్ రూ.50 వేలు దాటిన ట్రాన్సాక్షన్లకు 1 శాతం ఛార్జీ విధించనుంది. వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ నుంచి వీటిని అమల్లోకి తీసుకురానున్నట్లు ఐసీఐసీఐ బ్యాంక్ తెలిపింది.

### క్రెడిట్ కార్డు బిల్లు

ఇక క్రెడిట్ కార్డ్ బిల్లును బ్యాంక్‌కు వెళ్లి చెల్లించాలనుకుంటే.. ప్రతి చెల్లింపు లావాదేవీకి రూ.150 వసూలు చేస్తారు. ఇక విదేశాల్లో భారత కరెన్సీలో నిర్వహించే ప్రతి లావాదేవీకి లేదా దేశంలోనే విదేశీ దేశంలో నమోదు చేసుకున్న వ్యాపారులతో భారత కరెన్సీలో నిర్వహించే లావాదేవీలకు రుసుము వర్తిస్తుంది.

## మతిపోగొట్టే రాబడి ఇస్తున్న గోల్డ్ జుఖీలు..! 2026లో మరింత పెరిగే అవకాశం ఉందా అంటే..?




బంగారం, వెండి ధరలు 2025లో భారీ రాబడిని అందించాయి, ముఖ్యంగా గోల్డ్ లు 72 శాతం పైగా లాభపడ్డాయి. స్టాక్, క్రిప్టో మార్కెట్లను మించిపోయాయి. ప్రపంచ వడ్డీ రేట్ల తగ్గింపులు, బలహీనమైన డాలర్, కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లతో బంగారం 'సేఫ్ హెవెన్'గా మారింది. బంగారం, వెండి ధరలు ఈ ఏడాది ఎలా పెరిగాయో అందరికీ తెలిసిందే. బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి భారీ రాబడి అందించాయి. ఈ సంవత్సరం అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఆస్తులుగా ఉద్భవించాయి. ఇవి స్టాక్, క్రిప్టో మార్కెట్ల నుండి వచ్చే రాబడిని మించిపోయాయి. 2025లో బంగారం పెరుగుదల పెట్టుబడిదారులను ఈ మార్కెట్ వైపు ఆకర్షించింది ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్‌వరుసగా ఏడవ నెలలోనూ పెట్టుబడులు పెరిగాయి. డేటా ప్రకారం.. నవంబర్‌లో బంగారు లపై పెట్టుబడిదారుల ఆసక్తి బలంగా ఉంది. రూ.3,741 కోట్ల నికర పెట్టుబడులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఉత్తమ పనితీరు కనబరిచిన బంగారు లు 72 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి, పెట్టుబడిదారులకు వాటి ఆకర్షణను మరింత పెంచాయి. ఛాయిస్ వెల్త్ రిసెర్చ్ అండ్ ప్రొడక్షన్ విభాగాధిపతి అక్షత్ గార్గ్ మింట్ నివేదికలో మాట్లాడుతూ.. ర్యాలీ నిస్సందేహంగా బలంగా ఉందని, దీనికి మార్కెట్ వాతావరణం కొంతవరకు కారణమని అన్నారు. ప్రపంచ వడ్డీ రేటు తగ్గింపులను ఊహించి, సురక్షితమైన స్థలాలను వెతుక్కుంటూ పెట్టుబడిదారులు %జుఖీ%లలోకి డబ్బును కుమ్మరించారు. దీనితో బంగారం ధరలు సాధారణం కంటే పెరిగాయి. అయితే డిమాండ్ వాతావరణం, బలమైన మద్దతు అలాగే ఉందని గార్గ్ స్పష్టం చేశారు, ఎందుకంటే కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేస్తూనే ఉన్నాయి, డాలర్ బలహీనంగా ఉంది. బలహీనమైన డాలర్ ఇతర కరెన్సీలను కలిగి ఉన్నవారికి బంగారాన్ని చౌకగా చేస్తుంది. ఇంకా కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తాయని భావిస్తున్నారు, దీనివల్ల వడ్డీ లేని బంగారాన్ని మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది.

## వెండి ధర రూ.2.50 లక్షలకు చేరుతుందా..? ఆర్థిక నిపుణుల అంచనా ఎలా ఉందంటే?




గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది వెండి ధర 120 శాతం పెరిగి, రూ.2 లక్షల మార్కును దాటి, 46 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. సౌరశక్తి, ఇతర పారిశ్రామిక రంగాలలో డిమాండ్, పెట్టుబడిదారులు వెండిని సురక్షిత ఆస్తిగా చూడటం దీనికి కారణం. గత కొన్ని నెలలుగా బంగారం, వెండి ధరలు బాగా పెరుగుతున్నాయి. మధ్యలో కాస్త హెచ్చుతగ్గులకు కూడా గురయ్యాయి. ఈ సంవత్సరం వెండి ధర బంగారం కంటే ఎక్కువగా పెరిగింది. ఒక సంవత్సరంలో వెండి ధర దాదాపు 120 శాతం పెరిగింది. ఇప్పుడు ఇదే వెండి ధర వచ్చే ఏడాది రూ.2.5 లక్షలకు మించి ఉంటుందని భావిస్తున్నారు. డిసెంబర్ 12న దేశీయ మార్కెట్లో వెండి ధర కిలోకు రూ.2 లక్షలకు పైగా చేరుకుంది. వెండి ధర గత 46 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. 1979 తర్వాత వెండి ధర ఇంత పెద్ద మొత్తంలో పెరగడం ఇదే మొదటిసారి. భవిష్యత్తులో కూడా వెండి ధర పెరుగుతూనే ఉంటుందని చెబుతున్నారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, రాబోయే సంవత్సరంలో వెండి ధర రూ.2 లక్షల 40 వేల నుండి రూ.2 లక్షల 50 వేల వరకు పెరగవచ్చు. అంటే, ప్రస్తుత ధరతో పోలిస్తే వచ్చే ఏడాది వెండి ధర 25 శాతం పెరగవచ్చు. ఎప్రస్తుతం వివిధ రంగాలలో బంగారం డిమాండ్ పెరిగింది. పారిశ్రామిక ప్రపంచంలో ఈ లోహాన్ని పెద్ద మొత్తంలో ఉపయోగిస్తున్నారు. మరోవైపు ప్రజలు వెండిని కూడా పెట్టుబడిగా చూస్తున్నారు. సౌరశక్తి రంగంలో గత నాలుగు సంవత్సరాలలో బంగారం డిమాండ్ నాలుగు రెట్లు పెరిగింది. 2020లో సౌరశక్తి రంగంలో వెండి డిమాండ్ 94.4 మిలియన్ ఔన్సులు. ఇప్పుడు 2024లో, అదే డిమాండ్ 243.7 మిలియన్ ఔన్సులకు పెరిగింది. అందువల్ల, భవిష్యత్తులో బంగారం ధర రూ.2.5 లక్షల (కిలోకు) వరకు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు కూడా అంటున్నారు.

## కొత్త ఫోన్ కొనాలనుకుంటున్నారా? తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ ఫీచర్లు కావాలంటే దీనిపై ఓ



లావా తన అగ్ని 4 5%స్మార్ట్‌ఫోన్‌ను ఇండియాలో రూ.24,999 ధరకు విడుదల చేసింది. ఇది 1.5%ఖ ూవీూజుణ 120 డిస్‌ప్లే, డైమెన్సిటీ 8350 చిప్‌సెట్, 50% కెమెరా, 5000% బ్యాటరీని కలిగి ఉంది.ఆధారిత ప్లాట్‌ఫారమ్‌తో క్లీన్ ఆండ్రాయిడ్ అనుభవాన్ని అందిస్తూ, బోల్డ్ సెకండరీ రియర్ డిస్‌ప్లేతో ప్రీమియం విభాగంలోకి అడుగుపెట్టింది. భారతీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ లావా తన అగ్ని 4 లాంచ్‌తో ప్రీమియం లైనప్‌ను విస్తరించింది. ఇండియాలో దీని ధర రూ.24,999 గా ఉంది. బోల్డ్ సెకండరీ రియర్ డిస్‌ప్లేతో వస్తోంది. లావా అగ్ని 4ని దాని కొత్త ఎయిర్ ప్లాట్‌ఫామ్ కింద క్లీన్, నియర్-స్టాక్ ఆండ్రాయిడ్ ఎక్స్‌పీరియన్స్,-ఆధారిత ఫీచర్లతో వర్క్‌సెంట్రల్ స్మార్ట్‌ఫోన్‌గా నిలబెట్టింది అగ్ని 4 5+ 6.67-అంగుళాల 1.5%ఖ ూవీూజుణ% డిస్‌ప్లేను 120 రిఫ్రెష్ రేట్, 2,400 నిట్స్ వరకు పీక్ బ్రైట్‌నెస్, స్లిమ్ బెల్స్‌తో ఫ్లాట్ ప్యానెల్‌ను కలిగి ఉంది. ఈ డిస్ప్లే చాలా హుషారైనదిగా, స్పష్టంగా కనిపిస్తుంది. గేమింగ్, వీడియో స్ట్రీమింగ్/అతిగా చూడటానికి కచ్చితంగా అనుకూలంగా ఉంటుంది. ఇది మంచి ధ్వనిని అందించే, మల్టీమీడియా వినియోగాన్ని పెంచే డ్యూయల్ స్టీరియో స్పీకర్లతో కూడా వస్తుంది. లావా అగ్ని 4 ను మీడియాటెక్ డైమెన్సిటీ 8350 చిప్‌సెట్ శక్తివంతం చేస్తుంది, ఇది 4,300 లిక్విడ్ కూలింగ్ సిస్టమ్ ద్వారా సమర్థవంతమైన థర్మల్ మేనేజ్‌మెంట్ దీనికి ప్లస్‌పాయింట్. ఇది దాని విభాగంలో అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటి, ఇది సుదీర్ఘ గేమింగ్, రోజువారీ వినియోగం వంటి సామర్థ్యాలతో ఉంటుంది. 50% ప్రైమరీ కెమెరా, 8%ూ అల్ట్రా-వైడ్ కెమెరాతో డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. ముందు భాగంలో 50% ఫ్రంట్ షూటర్‌ను కలిగి ఉంది. ఈ ఫోన్ 66% ఫాస్ట్ ఛార్జింగ్‌తో 5,000%పూూ% బ్యాటరీని కలిగి ఉంది.ోగొట్టుకుంటున్నారు. దీంతో మోసాల గురించి మీకు ముందే అవగాహన ఉంటే క్రిమినల్స్ బారి నుంచి తప్పించుకోవచ్చు. మీరు డిజిటల్ ట్రాన్సాక్షన్లు నిర్వహించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. ఈ జాగ్రత్తలు పాటించండి డిజిటల్ పేమెంట్స్ చేసేటప్పుడు యాప్ నోటిఫికేషన్లను పరిశీలించండి


# తరచూ "తలనొప్పి" ఎందుకు వస్తుందో తెలుసా? - అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే!

**నీరు తక్కువగా తాగినా, నిద్రలేకపోయిన తలనొప్పి వస్తుందంటున్నారు నిపుణులు**



తలనొప్పి ఏదో సమయంలో అందరినీ వేధిస్తుంది. చిరాకు, సహనం కోల్పోయేలా చేస్తుంది. అయితే, దీని ప్రభావం ఒక్కొక్కరిపై ఒక్కోలా ఉంటుంది. దీన్ని తగ్గించుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. కాఫీ తాగడం,పెయిన్ రిలీవర్స్ వాడడం, ఇంకా ఎక్కువైతే డాక్టర్?ని సంప్రదిస్తుంటారు. ఈ క్రమంలో తలనొప్పికి కారణమయ్యే కొన్ని సాధారణ కారణాలు జీవనశైలికి సంబంధించినవి ఉంటాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! నీటి శాతం తగ్గటం నీటిశాతం తగ్గటం : అకారణంగా తలనొప్పి వేధిస్తుంటే రోజూ ఎన్ని నీళ్లు తాగుతున్నారో ఒకసారి చెక్? చేసుకోవాలంటున్నారు నిపుణులు. నీటి శాతం తగ్గినా తలనొప్పి రావొచ్చని చెబుతున్నారు. శరీరంలో నీరు తగ్గినప్పుడు మెదడు తాత్కాలికంగా కుంచించుకుపోతుందని పేర్కొంటున్నారు. దీంతో మెదడు పుర్రె నుంచి కాస్త వెనక్కి జారి, నొప్పికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో తగినన్ని నీళ్లు తాగగానే యథాస్థితికి వస్తుందని తెలియజేస్తున్నారు. ఫలితంగా, నొప్పి తగ్గుతుందని సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ తలనొప్పికి కారణమవుతుందని అధ్యయనం పేర్కొంది. సరిగా తినకపోవటం : భోజనం దాటవేయడం వల్ల కూడా తలనొప్పి రావొచ్చంటున్నారు నిపుణులు. తరచూ తలనొప్పితో బాధపడేవారు దీన్ని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు. కొందరికి పిండి పదార్థాలు, మిఠాయిల వంటివి తిన్నప్పుడూ నొప్పి వస్తుండొచ్చని పేర్కొంటున్నారు. ఇలాంటివి గమనిస్తే ఆయా పదార్థాలకు దూరంగా ఉండటం మేలని సలహా ఇస్తున్నారు. నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా? - ఆరోగ్యంపై ప్రభావం





చూపుతాయంటున్న నిపుణులు! సరిగా కూర్చోకపోవటం భంగిమ దెబ్బతినటం : సరిగా కూర్చోకపోవటం, నిలబడకపోవటం వల్ల తల, మెడ, దవడలు, భుజాల వెనక కండరాలు ఒత్తిడికి లోనవుతాయంటున్నారు నిపుణులు. ఎక్కువసేపు ఇలాగే ఉండిపోతే అక్కడి నాడుల మీదా ఒత్తిడి పెరుగుతుందని చెబుతున్నారు. ఇది తలనొప్పికి దారితీస్తుందని వివరిస్తున్నారు. పేలవమైన భంగిమ కారణంగా తలనొప్పి రావొచ్చని అధ్యయనం పేర్కొంది. సరైన నిద్ర లేకపోయినా : రాత్రిళ్లు గాఢ నిద్రపోకుండా మధ్య మధ్యలో మేల్కొవడం, తగినన్ని గంటలు నిద్ర లేకపోవడం వల్ల తలనొప్పి వస్తుందంటున్నారు నిపుణులు. నిద్రలో దంతాలను బిగించడం, నిద్రకు ముందు గట్టిగా ఉన్న ఆహారాన్ని నమలడం వల్ల తలనొప్పి రావొచ్చని చెబుతున్నారు. అలాగే, దిండు సరిగా లేకపోతే భుజం, మెడ కండరాలు ఒత్తిడికి గురవుతాయని, ఇది తలనొప్పికి కారణమవుతుందని వివరిస్తున్నారు. ధూమపానం, మద్యం అలవాటు : రాత్రిళ్లు స్మోకింగ్ చేయడం, మద్యాన్ని తీసుకోవడం వల్ల నిద్రకు భంగం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మద్యంతో మూత్రం ఎక్కువగా వస్తుందంటున్నారు. మూత్రంతో పాటు ఉప్పు, విటమిన్లు, ఖనిజాలు బయటకు పోతాయని పేర్కొంటున్నారు. దీంతో శరీరంలో నీరు, ఖనిజ లవణాల సమతుల్యత అస్తవ్యస్తమై తలనొప్పి రావొచ్చని వివరిస్తున్నారు. ఆల్కహాల్, ముఖ్యంగా రెడ్ వైన్ కారణంగా తలనొప్పి రావొచ్చని అధ్యయనం పేర్కొంది. అనారోగ్య సమస్యలు : జలుబు, ఫ్లూ, అలర్జీ కారణంగా ఊపిరి సరిగ్గా అందకపోవడం, వాతావరణ కాలుష్యమూ తలనొప్పికి దారితీస్తాయంటున్నారు నిపుణులు. అలాగే, ఒత్తిడి, ఆందోళన కారణంగా హర్మోన్ల సమతుల్యత దెబ్బతింటుందని చెబుతున్నారు. దీంతో తలపట్టేసినట్టుగా ఉండి నొప్పి వస్తుందని పేర్కొంటున్నారు. సహజంగా ఎలా తగ్గించుకోవాలి : తలనొప్పి వచ్చినప్పుడు నీరు ఎక్కువగా తీసుకోవాలని అధ్యయనం పేర్కొంది. మజ్జిగ వంటి చలవ చేసే పదార్థాలు తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. చెవి దగ్గర, నుదురు, తలపై భాగాల్లో మసాజ్ చేయడం మేలని సూచిస్తున్నారు. ముక్కు పై నుంచి కిందికి మసాజ్ చేయడం, నొక్కడం వంటివి చేయాలని పేర్కొంటున్నారు. ఇలా చేస్తే రక్తప్రసరణ బాగా జరిగి తలనొప్పి తగ్గుతుందని వివరిస్తున్నారు. అలాగే, చెవి వెనక మసాజ్? చేయాలని తెలియజేస్తున్నారు. చెవిని బాగా తిప్పి పైకి కిందకి కొద్దిగా లాగడం వల్ల కూడా ఉపశమనం లభిస్తుందని వివరిస్తున్నారు. శ్వాస వ్యాయామం చేయడం వల్ల కూడా తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుందంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మెదడుకి ఆక్సిజన్ అంది రక్తప్రసరణ బాగా జరుగుతుందని చెబుతున్నారు. దీని వల్ల తలనొప్పి నుంచి ఉపశమనం కలుగుతుందని పేర్కొంటున్నారు. కుర్చీలో కూర్చున్నప్పుడు వెన్నుముక నిటారుగా ఉండాలంటున్నారు నిపుణులు. పాదాలు నేలకు సమాంతరంగా ఆని ఉండాలని సూచిస్తున్నారునిద్రకు ఉపక్రమించే ముందు ధూమపానం, మద్యం జోలికి వెళ్లకపోవడమే మంచిదంటున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# హార్మోన్లు" సమతులంగా ఉండాలంటే - నిపుణులు చెప్తున్న జాగ్రత్తలివే!

**హార్మోన్ల అసమతౌల్యత కారణంగా ఇబ్బందులు - పలు సింపుల్ టిప్స్ సూచిస్తున్న వైద్య నిపుణులు!**



హార్మోన్ల అసమతుల్యత కారణంగా వివిధ సమస్యలు తలెత్తుతాయి. అయితే హార్మోన్లను తిరిగి సమతులం చేసుకోవాలంటే ఆహారమే కాదు, మనం అనుసరించే జీవనశైలి కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అందులోనూ ముఖ్యంగా ఉదయాన్నే మనం చేసే కొన్ని పనులు, హార్మోన్ల సమతుల్యతను ప్రేరేపిస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! ఆయిల్ పుల్లింగ్‌తో : దంతాలు, చిగుళ్ల ఆరోగ్యానికి ఉదయాన్నే ఆయిల్ పుల్లింగ్ చేయడం కొంతమందికి అలవాటుగా ఉంటుంది. అయితే ఇది హార్మోన్ల సమతుల్యతను పెంపొందించడంలోనూ సహకరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతి వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటికి వెళ్లిపోయి జీవక్రియల పనితీరు, పొట్ట ఆరోగ్యం మెరుగుపడతుందంటున్నారు. ఫలితంగా హార్మోన్ల అసమతుల్యతను దూరం చేసుకోవచ్చని సూచిస్తున్నారు. అయితే ఇందుకోసం వాడాల్సిన నూనెల విషయంలో మాత్రం డాక్టర్ సలహా తప్పనిసరిగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు.

నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా? - ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్న నిపుణులు! %ఎండ తగలాల్సిందే : నిద్ర లేచీ లేవగానే చాలామంది మొబైల్?తో కాలక్షేపం చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయంటున్నారు నిపుణులు. ఇది ఒత్తిడిని కలిగించే హార్మోన్ అని చెబుతున్నారు. ఈ క్రమంలో ఉదయాన్నే ఒత్తిడి దరిచేరితే ఇక ఆ రోజంతా చిరాగ్గానే గడపాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. కాబట్టి, అటు ప్రశాంతంగా రోజును ప్రారంభిస్తూనే, ఇటు హార్మోన్ల పనితీరుని పెంపొందించుకోవాలంటే లేలేత ఎండలో 30 నిమిషాల పాటు ఎండలో గడపాలని సూచిస్తున్నారు. ఇది జీవ గడియారాన్ని ప్రేరేపించి భౌతిక, మానసిక, ప్రవర్తన పరంగా మార్పులు తీసుకొస్తుందని తెలియజేస్తున్నారు. తద్వారా చక్కటి జీవనశైలిని పాటించే అవకాశం ఉంటుందని సలహా ఇస్తున్నారు. అంతేకాకుండా, నిద్ర సమయాల పైనా సానుకూల ప్రభావం పడుతుందని వివరిస్తున్నారు. శరీరానికి డి-విటమిన్ కూడా అందుతుందంటున్నారు. ఇలా జీవక్రియలన్నీ సక్రమంగా జరిగితే హార్మోన్ల పనితీరు మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. ఇక ఇదే ఎండలో చిన్నపాటి వ్యాయామాలు చేయడం, నడక వంటివి చేస్తే మరీ మంచిదని చెబుతున్నారు. విటమిన్ డి ప్రొజెస్టెరాన్, ఈస్ట్రోజెన్, ఇన్సులిన్, థైరాయిడ్ హార్మోన్ వంటి హార్మోన్లను నియంత్రించడంలో సహాయపడుతుందని జర్నల్ ప్రచురించింది. పరగడుపునే వద్దు : చాలామంది ఉదయం బ్రష్ చేసుకోగానే ఓ కప్పు కాఫీనో, టీనో తాగందే అడుగు ముందుకు పడదు. అయితే, యాసిడ్ స్వభావం ఎక్కువగా ఉన్న కాఫీని పరగడుపునే తీసుకోవడం వల్ల హార్మోన్లపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. దీనికి బదులుగా ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల.. గ్రెలిన్, లెప్టిన్ వంటి ఆకలి హార్మోన్లపై సానుకూల ప్రభావం పడుతుందని చెబుతున్నారు. ఫలితంగా, రోజంతటికీ కావాల్సిన శక్తి శరీరానికి అందుతుందని తెలియజేస్తున్నారు. అలాగే నిద్ర సమయాల పైనా సానుకూల ప్రభావం ఉంటుందని పేర్కొంటున్నారు. కాసేపు చెప్పుల్లేకుండా నడవడంకాసేపు చెప్పుల్లేకుండా : ఇప్పుడు చాలామంది అడుగు తీసి బయటపెట్టామంటే చెప్పులు వేసుకోవాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. కానీ, ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల పనితీరు మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు.వ్యాయామాలతో : రోజంతా ఉత్సాహంగా ఉండడంలో ఉదయాన్నే చేసే వ్యాయామాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, ఈ ప్రక్రియ హార్మోన్ల సమతుల్యతనూ ప్రేరేపిస్తుందని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా బరువులెత్తడం, కార్డియో వ్యాయామాలు హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరిస్తాయని పేర్కొంటున్నారు. అలాగే స్క్వాట్స్, పుషప్స్, పులప్స్, లాంజెస్, క్రంచెస్ వంటి వర్కవుట్లను మధ్య మధ్యలో కాస్త విరామమిస్తూ సాధన చేయడం మంచిదని సూచిస్తున్నారు. దీనివల్ల ఇటు ఫిట్‌నెస్, అటు హార్మోన్ల పనితీరునీ మెరుగుపరచుకోవచ్చని వెల్లడిస్తున్నారు. ఈ క్రమంలో వీటన్నింటితో పాటు హార్మోన్ల సమతుల్యత కోసం డాక్టర్ సూచించిన మందులు, ఇతర సలహాలూ పాటించడం అలవాటుగా మార్చుకోవాలని చెబుతున్నారు. తద్వారా సత్వర ఫలితాన్ని పొందచ్చని సలహా ఇస్తున్నారు. అంతే కాకుండా, హార్మోన్ల అసమతుల్యత మూలంగా ఎదురయ్యే అనారోగ్యాలనూ దూరం చేసుకోవచ్చని సూచిస్తున్నారు. తీవ్రమైన శారీరక శ్రమ హార్మోన్ల ప్రతిస్పందనను ..తత్ఫలితంగా, శరీరాన్ని నియంత్రించే అన్ని విధానాలను మాడ్యులేట్ చేయగలదని అధ్యయనం పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రోజూ "వర్క్?అవుట్స్" చేస్తున్నారా? - ఏం తింటున్నారు? ఎపుడు తింటున్నారు?

**ఖాళీ కడుపుతో వ్యాయామం వద్దు - వర్క్?అవుట్స్ ముందు, తర్వాత నిపుణుల సూచనలివే!**





ఆరోగ్యంగా ఉండటానికి, బరువు తగ్గడానికి, కండలు పెంచడానికి ఇలా వివిధ కారణాల వల్ల చాలా మంది వర్క్? అవుట్స్ చేస్తుంటారు. మరి, దానికి ముందు తీసుకొనే ఆహారం (ప్రీ వర్క్? అవుట్ మీల్), తర్వాత తీసుకొనే ఆహారం (పోస్టు వర్క్? అవుట్ మీల్)పై అశ్రద్ధ చేస్తుంటారు. అలా చేయడం వల్ల సానుకూల ఫలితాలు ఆలస్యమవుతాయంటున్నారు ఫిట్?నెస్ నిపుణులు. మీ లక్ష్యం కండలు పెంచడమైనా, కొవ్వులు కరిగించడమైనా, బరువు పెరగడమైనా, తగ్గడమైనా ప్రీ, పోస్ట్ వర్క్ అవుట్ మీల్స్ చాలా కీలకమని చెబుతున్నారు. ఈ ఆహారాన్ని 'విండో ఆఫ్ గ్రోత్'గా పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వర్క్? అవుట్స్ ముందు, తర్వాత ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం! కొంతమంది తొందరగా బరువు తగ్గాలని అసలు తినకుండా వ్యాయామం చేస్తారు. మరికొందరు అతిగా తినేస్తారు. ఈ రెండూ ప్రమాదమే అంటున్నారు ఫిట్?నెస్ నిపుణులు. కసరత్తులు చేయడానికి శక్తినివ్వడమే కాదని, కండర కణజాలం దెబ్బతినకుండా ముందు తీసుకునే ఆహారం కాపాడుతుందని చెబుతున్నారు. అది ఎక్కువ కార్బోహైడ్రేట్లు, మధ్యస్థాయిలో ప్రొటీన్లు, తక్కువ కొవ్వు పదార్థాల సమాహారంగా ఉండాలని పేర్కొంటున్నారు. కార్బోహైడ్రేట్లు కసరత్తులు చేస్తున్నంత సేపూ శక్తినిస్తాయని, ప్రొటీన్?లలోని అమైనో ఆమ్లాలు కండరాలు దెబ్బతినకుండా కాపాడతాయని సూచిస్తున్నారు. శరీరం ప్రొటీన్ తీసుకోవడాన్ని నిదానంగా జరిగేలా కొవ్వులు చేస్తాయని పేర్కొంటున్నారు. శనగల చాట్ : నల్ల, తెల్ల శనగల్లో పిండిపదార్థాలు ఎక్కువగా, ప్రొటీన్ మీడియంగా, కొవ్వులు స్వల్పంగా ఉంటాయంటున్నారు నిపుణులు ఓట్స్, నీటి శాతం ఎక్కువ ఉండే పండ్లు : ఓట్స్ కాంప్లెక్స్ కార్బొహైడ్రేట్. ఇందులో ఫైబర్, విటమిన్ బి ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. నీటిశాతం ఎక్కువగా ఉండే పళ్లు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా ఉంచుతాయంటున్నారు. కార్బోహైడ్రేట్లు ఎక్కువసేపు లేదా ఎక్కువ తీవ్రతతో వ్యాయామం చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తాయని %ఝఎశీఎశ్రీఱఅఱఎ% అధ్యయనం పేర్కొంది. షేక్?లు, స్మూతీలు : కఠిన వ్యాయామాలు చేసేవారు పాలు, అరటిపండ్లు, ఓట్స్, పీనట్ బటర్, బాదం, జీడిపప్పు ఇలా మనకు అందుబాటులో ఉన్న వాటితో షేక్?లు, స్మూతీలు చేసుకొని తాగొచ్చని పేర్కొంటున్నారు. ఆలూ చాట్ : బంగాళదుంపను ఉడకపెట్టి అందులో కొంచెం పెరుగు, మిరియాల పొడి కలుపుకొని తినొచ్చని సూచిస్తున్నారు. బంగాళదుంపకు బదులు చిలగడదుంప తీసుకోవచ్చని తెలియజేస్తున్నారు. అరటిపండు, పీనట్ బటర్ రోటీ : అరటిపండులో పొటాషియం ఉంటుంది. రోటి కాంప్లెక్స్ కార్బొహైడ్రేట్. పీనట్? బటర్?లో ప్రొటీన్ ఉంటుందంటున్నారు. పీనట్? బటర్ అలర్జీ ఉన్నవారు ఆల్మండ్ బటర్?ను తీసుకోవచ్చని సూచిస్తున్నారు. గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ : కసరత్తులు ప్రారంభించే 15 నిమిషాల ముందు కావాలనుకుంటే గ్రీన్ టీ, బ్లాక్? కాఫీ తాగొచ్చని సలహా ఇస్తున్నారు. సాయంత్రం కసరత్తులు చేస్తే బ్లాక్ కాఫీ వద్దని చెబుతున్నారు. నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా? - ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్న నిపుణులు! వ్యాయామం చేశాక కండరాల కణజాలం దెబ్బతినొచ్చంటున్నారు నిపుణులు. దాన్ని కాపాడటానికి, సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రొటీన్ చాలా అవసరమని చెబుతున్నారు. దీంతో పాటు శక్తి కోసం కొద్ది మొత్తంలో కొవ్వులు తీసుకోవాలని పేర్కొంటున్నారు. మీరు తీసుకునే పోస్ట్ వర్క్? అవుట్ మీల్ ఫాస్ట్ రికవరీగా పనిచేయాలని తెలియజేస్తున్నారు. చాలామంది వే ప్రొటీన్ తీసుకుంటారు. దాన్ని నీళ్లలోనే తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. పాలతో తీసుకుంటే జీర్ణ ప్రక్రియ నిదానంగా సాగుతుందంటున్నారు. వే ప్రొటీన్?కు బదులు పాలు, అరటిపండు, గ్రిల్డ్ చికెన్, బంగాళదుంప, మసాలా పన్నీర్ చన్నా, ఎగ్ వైట్స్, పళ్లు, ఖర్జూరాలు, పెసరట్టు, పన్నీర్, మిల్క్ దలియా, ఓట్స్ తీసుకోవచ్చని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం వ్యాయామం చేసేవాళ్లు ప్రీ వర్క్ అవుట్ మీల్?గా అల్పాహారం తీసుకోవచ్చు. చాలామంది ఏమీ తినకుండా వ్యాయామం చేస్తారు. వ్యాయామం తర్వాత ఏమీ తినకుండా బ్లాక్ కాఫీ, గ్రీన్ టీతో సరిపెడతారు. ఇవి రెండూ మంచివి కాదు. దీని వల్ల ఆశించిన ఫలితాలు రావు. మనం ఏ చిన్న వ్యాయామం చేసినా శరీరం కార్టిసోల్ అనే హార్మోన్?ను విడుదల చేస్తుంది. కార్టిసోల్?ను నియంత్రించాలంటే పోస్టు వర్క్?అవుట్ మీల్ చాలా అవసరం. ఇన్సులిన్ బ్యాలెన్స్ అవ్వాలన్నా, గ్లైకోజెన్ స్టోరేజ్ ఫుల్?ఫిల్ కావాలన్నా పోస్టు వర్క్?అవుట్ మీల్ కీలకం. - గోకుల్ యలగందుల, ఫిట్?నెస్ కోచ్ ఎంత సమయం ముందు : ఇది మెటబాలిజంపై ఆధారపడి ఉంటుంది. కసరత్తులు చేసే గంట, రెండు గంటల ముందు ప్రీ వర్క్?అవుట్ మీల్ తీసుకోవాలంటున్నారు నిపుణులు. తీసుకున్న ఆహారం వ్యాయామం చేసేటప్పుడు అసౌకర్యంగా అనిపించకూడదని చెబుతున్నారు. పోస్ట్? వర్క్? అవుట్ మీల్ వ్యాయామానికి గంట తర్వాత తీసుకోవాలని సూచిస్తున్నారు. కఠినమైన వ్యాయామాలు చేసే వారు కండరాల పునరుద్ధరణకు గంట లోపు తీసుకుంటే మేలని సలహా ఇస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే.

## మినీ వేలం తర్వాత మరింత
# పటిష్టంగా ఆరెంజ్ ఆర్మీ లైనప్




దుబాయ్ వేదికగా మంగళవారం మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఐపీఎల్ మినీ వేలం జరిగింది. ఈ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. జట్టుకు అవసరం అయిన స్థానాల్లో నెదర్లాండ్స్ ఆల్ రౌండర్ బాస్ డి లీడేను ?2.2 కోట్లకు దక్కించుకోవడం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్ గా నిలిచింది. ఇప్పటికే హెన్రిచ్ క్లాసెన్, పాట్ కమిన్స్, అభిషేక్ శర్మ వంటి కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ఎస్ఆర్‌హెచ్.. తాజా కొనుగోళ్లతో మిడిల్ ఆర్డర్, బౌలింగ్ విభాగాలను మరింత పటిష్టం చేసుకుంది. వజ్రాయుధం లాంటి బ్యాటింగ్.. ధీటైన బౌలింగ్ విభాగం ప్రస్తుత జట్టును పరిశీలిస్తే, ట్రావిస్ హెడ్ మరియు అభిషేక్ శర్మల ఓపెనింగ్ జోడీ ప్రత్యర్థులకు వణుకు పుట్టించడం ఖాయం. మిడిల్ ఆర్డర్‌లో నితీష్ కుమార్ రెడ్డి, క్లాసెన్‌లకు తోడుగా భారీ హిట్టర్ లివింగ్ స్టోన్ అనుభవం జట్టుకు ఉపయోగపడనుంది. బౌలింగ్ విభాగంలో కెప్టెన్ పాట్ కమిన్స్‌తో పాటు హర్షల్ పటేల్, శివమ్ మావి, ఉనద్కత్ ఉన్నారు. ఇలా అన్ని విభాగాల్లో సన్ రైజర్స్ జట్టు మరింత బలంగా మారింది. దీంతో %ూ=ు% ఫ్యాన్స్ ఈ సారి తమ జట్టు సెమీస్ రేసులో కచ్చితంగా ఉంటుందని, ముఖ్యంగా ఐపీఎల్ లో 300 స్కోరును కొట్టి తీరుతుందని నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## భారత ఆతిథ్యానికి మెస్సీ ఫిదా..
# సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్




గోట్ టూర్ ముగించుకుని ప్రముఖ ఫుట్ బాల్ క్రీడారుడు మెస్సీ స్వదేశానికి బయలుదేరాడు. మూడు రోజుల పాటు మెస్సీ భారత్ లోని కోల్ కతా, ముంబై, హైదరాబాద్, ఢిల్లీ నగరాల్లో పర్యటించి సందడి చేశారు. ఇక పర్యటన ముగియడంతో సోషల్ మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు. భారత్ ఆతిథ్యానికి, అభిమానాల ప్రేమకు కృతజ్ఞతలు అని మెస్సీ పేర్కొన్నారు. భారత దేశంలో ఫుట్ బాల్ కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆశిస్తున్నానని తెలిపాడు. ఇదిలా ఉంటే మెస్సీ గోట్ టూర్ ఇండియాలో ఎంతో సందడిగా జరిగింది. కోల్ కతాలో ఏర్పాట్ల విషయంలో కాస్త లోపాలు ఉన్నా తరవాత ఎక్కడా అలాంటివి రిపీట్ అవ్వకుండా ప్రభుత్వాలు, అధికారిక యంత్రాంగం జాగ్రత్త పడింది. మెస్సీ ఆయన టీమ్ భారత పర్యటనను ఎంతగానో ఎంజాయ్ చేసినట్టు కనిపించింది. ముఖ్యంగా హైదరాబాద్ పర్యటనలో మెస్సీ, అతడి టీమ్ ఎక్కువ ఆనందంగా గడిపారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి వారు ఫుట్ బాల్ ఆడారు. అంతేకాకుండా చిన్నపిల్లలతో కూడా కలిసి ఫుట్ బాల్ ఆడుతూ సరదాగా గడిపారు. అభిమానులు మెస్సీని చూసి గ్రౌండ్ లో హంగామా చేశారు.

## కేకేఆర్ కు ఊహించని షాక్...
# రూ.25 కోట్ల ప్లేయర్ డకౌట్







ఐపీఎల్ మినీ వేలంలో నిన్న ఆస్ట్రేలియా ఆటగాడు కామెరాన్ గ్రీన్ పై కోట్ల వర్షం కురిసిన సంగతి తెలిసిందే. అతన్ని కొనుగోలు చేసేందుకు అన్ని జట్లు చాలా ప్రయత్నాలు చేశాయి. కానీ ఆండ్రీ రస్సెల్ స్థానాన్ని భర్తీ చేసేందుకు గాను రూ. 25.20 కోట్లు పెట్టి కామెరాన్ గ్రీన్ ను కొనుగోలు చేసింది కేకేఆర్. దీంతో విదేశీ ప్లేయర్లలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా గ్రీన్ చరిత్ర సృష్టించాడు. అయితే మినీ వేలంలో కొనుగోలు చేసి 24 గంటలు కాకముందే కేకేఆర్ కు ఊహించని షాక్ ఇచ్చాడు గ్రీన్. ఇంగ్లాండ్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న 3వ యాషెస్ టెస్ట్ లో రెండు బంతులకే డకౌట్ అయ్యాడు గ్రీన్. దీంతో కేకేఆర్ ను దారుణంగా ట్రోలింగ్ చేస్తున్నారు. మీరు రూ.25 కోట్లు పెట్టి కొన్న ప్లేయర్ డకౌట్ అయ్యాడు అంటూ దారుణంగా ఆడుకుంటున్నారు. అయితే ఆ టెస్ట్ మ్యాచ్ కు ఐపీఎల్ కు ఎలాంటి సంబంధం ఉండబోదని, ఐపీఎల్ 2026 టోర్నమెంట్ లో గ్రీన్ అద్భుతంగా రాణిస్తాడని కేకేఆర్ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.

# విరాట్ కోహ్లీకి బిగ్ షాక్.. ఆ ప్లేయర్ అన్ సోల్డ్ !




ఐపీఎల్ 2026 మినీ వేలం నిన్న జరిగిన సంగతి తెలిసిందే. అబుదాబి వేదికగా జరిగిన ఈ ఈవెంట్ లో చాలామంది ప్లేయర్లపై కోట్ల వర్షం కురిసింది. అయితే మరికొంతమంది ప్లేయర్లకు మాత్రం ఊహించని ఎదురుదెబ్బే తగిలింది. చాలామంది ప్లేయర్లు అన్ సోల్డ్ అయ్యారు. ఈ లిస్టులో విరాట్ కోహ్లీ జట్టుకు చెందిన స్వస్తిక్ చికారా కూడా ఉన్నాడు. 2025 ఐపీఎల్ టోర్నమెంట్ విజేతగా ఆర్సీబీ నిలిచిన సంగతి తెలిసిందే.అయితే ఈ టోర్నమెంట్ ఫైనల్ లో బెంగళూరు గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ చాలా ఎమోషనల్ అయ్యాడు. ఆ సందర్భంగా విరాట్ కోహ్లీతో పాటు స్వస్తిక్ చికారా అనే ఆటగాడు సందడి చేసిన సంగతి తెలిసిందే. కోహ్లీతో పాటు కనిపించడంతో స్వస్తిక్ చికారా క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. సోషల్ మీడియాలో అతని ఫాలోవర్స్ సంఖ్య కూడా అమాంతం పెరిగిపోయింది. అయితే, ఈ స్వస్తిక్ చికారాకు నిన్న జరిగిన వేలంలో ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. అతన్ని ఏ జట్టు కూడా కొనుగోలు చేయలేదు. దీంతో మినీ వేలంలో అన్ సోల్డ్ ప్లేయర్ గా మిగిలిపోయాడు స్వస్తిక్ చికారా

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజు నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ.అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ డం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ డం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ డం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.


# బర్త్‌డే వెకేషన్‌లోనూ అందాల ఆరబోత





దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదబరింతంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటి అవార్డ్‌ను తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి ఆస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.

# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా…" అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ.48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ.150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్–సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.

# సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా?



బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 S స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కెరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమా నులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్టైంది.



Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com